# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ బుధవారం 31-7-2019 RNI No.52865/93·Postal No\.H/SD/258/2018-20 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :25 సంచిక: 267 పేజీలు 8 వెల: రూ.1/-


## హరితహారంపై సీఎస్ వీడియో కాన్ఫరెన్స్

హైదరాబాద్, జులై 30: ఐదో విడత హరితహారంపై జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్‌కే జోషి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నందున తెలంగాణకు హరితహారం ముమ్మరంగా కొనసాగేలా చూడాలని కలెక్టర్లను సీఎస్ ఆదేశించారు. తగిన ఎత్తులో ఉన్న మొక్కలు నాటడంతో పాటు వాటి రక్షణకు, నీటి వసతి కల్పనకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలి. అన్ని జిల్లాలు, పట్టణ ప్రాంతాల్లో సామాజిక బాధ్యత కింద వివిధ సంస్థలు, పరిశ్రమలు హరితహారంలో తమ వంతు పాత్ర పోషించేలా ప్రోత్సహించాలి. మొక్కల రక్షణ కోసం ఉపాధిహామీ నిధులతో అనుసంధానం చేసి పర్యవేక్షకులను నియమించాలి అని కలెక్టర్లను, ఉన్నతాధికారులను సీఎస్ ఎస్‌కే జోషి ఆదేశించారు.

# కేఫ్ కాఫీడే అధినేత సిద్దార్థ అదృశ్యం!

**- తాను వ్యాపారవేత్తగా విఫలమయ్యానని లేఖ**

**- గతకొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న సిద్దార్థ**

**- ఆత్మహత్య చేసుకున్నట్లు అనుమానాలు**

**- గాలింపు చర్యలు ముమ్మరం చేసిన పోలీస్ యంత్రాంగం**

బెంగళూరు, జులై30(ఆర్ఎన్ఎ) : కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి అల్లుడు, కేఫ్ కాఫీ డే అధినేత వీజీ సిద్దార్థ మిస్సింగ్ వ్యవహారం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమవుతోంది. సోమవారం సాయంత్రం మంగళూరులోని నేత్రావతి నది వంతెనపై తన వాహనం దిగి నడుచుకుంటూ వెళ్లిన సిద్దార్థ ఆ తర్వాత కన్పించకుండా పోయారు. దీంతో ఆయన ఎక్కడున్నారు, ఏమయ్యారనేది చిక్కుముడిగా మారింది. డ్రైవర్ చెప్పిన వివరాల ప్రకారం.. సిద్దార్థ కారు డ్రైవర్‌గా బసవరాజ్ పాటిల్ గత మూడేళ్లుగా పనిచేస్తున్నాడు. సోమవారం టయోటా ఇన్నోవాలో బెంగళూరు నుంచి సఖిలేష్‌పూర్‌కు వెళ్లమని డ్రైవర్‌కు చెప్పి సిద్దార్థ కారు ఎక్కారు. బెంగళూరు నుంచి సఖిలేష్‌పూర్‌కు 220 కిలోమీటర్ల దూరం. అయితే.. కొంత దూరం వెళ్లాక ఎందుకో తెలియదు గానీ సిద్దార్థ మనసు మార్చుకున్నారు. మంగళూరుకు వెళ్లమని డ్రైవర్‌కు చెప్పాడు. మంగళూరుకు సమీపంలో నేత్రావతి నదిపై ఉన్న బ్రిడ్జి సమీపించగానే వీజీ సిద్దార్థ ఉన్నట్టుండి కారును ఆపమని డ్రైవర్‌కు చెప్పాడు. డ్రైవర్ కారు ఆపగానే అందులో నుంచి దిగిన సిద్దార్థ కారును బ్రిడ్జి చివరకు తీసుకెళ్లి ఆపి.. అక్కడే వేచి ఉండాలని డ్రైవర్‌తో చెప్పి.. అక్కడ నుంచి కొద్ది దూరం నడుచుకుంటూ వెళ్లారు. అప్పుడు సమయం రాత్రి 7 గంటలు. డ్రైవర్ వేచి చూశాడు. సమయ రాత్రి 8 గంటలయింది. గంట దాటినా సిద్దార్థ ఎంతకీ రాకపోవడంతో డ్రైవర్ కుటుంబ సభ్యులకు సమాచారం అందించాడు. డ్రైవర్ చెప్పిన వివరాల ఆధారంగా.. సిద్దార్థ బ్రిడ్జి పైనుంచి నదిలోకి దూకి ఉండొచ్చనే ప్రాథమిక అంచనాకు పోలీసులు వచ్చారు. డాగ్‌స్క్వాడ్‌తో బ్రిడ్జి వద్దకు మంగళూరు పోలీసులు వెళ్లారు. డాగ్‌స్క్వాడ్ సెర్చ్ డాగ్ బ్రిడ్జి మధ్యలోకి వెళ్లి ఆగడంతో అక్కడ నుంచి సిద్దార్థ దూకి ఆత్మహత్యకు పాల్పడి ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు.

### మీ నమ్మకాన్ని వమ్ము చేసినందుకు నన్ను క్షమించండి..

ఇది జరగడానికి ముందు సిద్దార్థ తన సంస్థ ఉద్యోగులు, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లకు ఓ లేఖ రాశారు. సిద్దార్థ రాసిన ఈ లేఖ మీడియాలో ప్రచారమవుతోంది. వ్యాపారంలో నష్టాలు, ఆర్థిక ఇబ్బందుల కారణంగా సిద్దార్థ అదృశ్యమైనట్టు లేఖ ద్వారా స్పష్టమవుతోంది. నాపై నమ్మకం పెట్టుకున్న ప్రతి ఒక్కరికీ క్షమాపణ చెప్పుకుంటున్నాను.. నేను వ్యాపారవేత్తగా విఫలమయ్యాను అని పేర్కొన్నారు. 37ఏళ్ల నా కృషితో ప్రత్యక్షంగా 30వేల మందికి, పరోక్షంగా 20వేల మందికి ఉపాధి కల్పించానని, ప్రస్తుతం మంచి ప్రయత్నాలు చేస్తున్నా, వ్యాపారాన్ని లాభసాటిగా సృష్టించడంలో విఫలమవుతున్నానని ఆ లేఖలో పేర్కొన్నారు. దీనిపై సుదీర్ఘకాలం నుంచి పోరాటం చేస్తున్నా ఇక నాకు పోరాడే ఓపిక లేదు.. అందుకే అన్ని వదిలేస్తున్నా అంటూ లేఖలో పేర్కొన్నారు. ఆరు మాసాల కిందట ఓ స్నేహితుడి నుంచి పెద్ద మొత్తంలో రుణం తీసుకున్నాను, ఓ ప్రయివేటు ఈక్విటీలోని భాగస్వాములు షేర్లను బైబ్యాక్ చేయమని నన్ను బలవంతపెడుతున్నారన్నారు. ఆదాయపు పన్ను గత డీజీ నుంచి ఎన్నో వేధింపులకు ఎదుర్కొన్నానని,రుణాలు తీసుకున్నవారి నుంచి ఒత్తిడి కూడా ఎక్కువైందని, నాపై మీరంతా ఎంతో నమ్మకం ఉంచారని, దాన్ని వమ్ము చేస్తున్నందుకు క్షమించండి అంటూ లేఖలో పేర్కొన్నారు. కొత్త యాజమాన్యంతో మీరంతా మద్దతుగా ఈ వ్యాపారాని ఇలాగే కొనసాగించాలని కోరుతున్నానని, నా తప్పులన్నింటికీ నాదే బాధ్యత అని, నా లావాదేవీల గురించి మా మేనేజ్‌మెంట్‌కు, ఆడిటర్లకు తెలియదని, వాటికి నేనే జవాబుదారిని అని, నేను ఎవర్నీ మోసం చేయాలనుకోలేదని, నేను విఫల వ్యాపారవేత్తను.. నన్ను క్షమించండి అని సిద్దార్థ ఆ లేఖలో పేర్కొన్నారు. కాగా, సిద్దార్థ ఆచూకీ కోసం 200 మందికి పైగా పోలీసులు గాలిస్తున్నారు. నేత్రావతి నదిని గజ ఈతగాళ్ల సాయంతో జల్లెడ పడుతున్నారు. ఇక, మాజీ ముఖ్యమంత్రి ఎస్.ఎం. కృష్ణ గత ఎన్నికల ముందే బీజేపీలో చేరారు. ఆయన అల్లుడు సిద్దార్థ మిస్సింగ్ వార్త తెలియగానే ముఖ్యమంత్రి యడియూరప్ప, పలువురు రాజకీయ, సినీ ప్రముఖులు కృష్ణ నివాసానికి చేరుకున్నారు.

### సిద్దార్థ ఆత్మహత్య చేసుకునేంత పిరికివాడు కాదు - శివకుమార్

కాఫీ డే అధినేత వీజీ సిద్దార్థ అదృశ్యంపై కర్నాటక కాంగ్రెస్ కీలక నేత డీకే శివకుమార్ ట్వీట్ చేశారు. సిద్దార్థ పేరుతో ఇంటర్నెట్‌లో వైరల్ అవుతున్న లేఖపై ఆయన అనుమానాలు వ్యక్తం చేశారు. ఆ లేఖ జులై 27న రాసినట్టుగా ఉందని, కానీ 28వ తేదీ తనకు సిద్దార్థ నుంచి ఫోన్ కాల్ వచ్చిందని డీకే పేర్కొన్నారు. కలిసి మాట్లాడాలని సిద్దార్థ చెప్పినట్లు ఆయన తెలిపారు. సిద్దార్థ ఎంతో ధైర్యవంతుడని, ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడంటే తాను నమ్మలేకపోతున్నానని.. సిద్దార్థ అదృశ్యంపై తనకు అనుమానాలున్నాయని చెప్పారు. సిద్దార్థ కుటుంబానికి, తమ కుటుంబానికి కొన్నేళ్లుగా సాన్నిహిత్యం ఉందని.. ఈ ఘటనపై పోలీసులు సమగ్రంగా విచారణ జరిపి నిజానిజాలను నిగ్గు తేల్చాలని డీకే శివకుమార్ డిమాండ్ చేశారు. ఇదిలా ఉంటే.. సిద్దార్థ అదృశ్యమైన విషయం తెలియగానే ఎస్ఎం కృష్ణ నివాసానికి డీకే వెళ్లారు. ఏం జరగదని, ధైర్యంగా ఉండాలని సిద్దార్థ కుటుంబ సభ్యుల్లో ధైర్యం నింపే ప్రయత్నం చేశారు.

### కోస్టల్ గార్డులు,హెలికాప్టర్లను రంగంలో దించండి..

కాఫీ డే యజమాని వీజీ సిద్దార్థ ఆచూకీ కోసం కేంద్ర హోంశాఖ చర్యలు తీసుకోవాలని కర్ణాటక రాష్ట్రానికి చెందిన బీజేపీ ఎంపీ శోభా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాకు విన్నవించారు. సిద్దార్థ ఆచూకీ కనుగొనడానికి కోస్టల్ గార్డులు, కేంద్ర బలగాలు, హెలికాప్టర్లను రంగంలోకి దించాలని శోభా అమిత్ షాను కోరారు. కర్ణాటకలోని దక్షిణ కన్నడ జిల్లాలోని నేత్రావతి బ్రిడ్జి వద్ద అదృశ్యం అయిన సిద్దార్థది తన ఉడుపి చిక్కామంగళూరు నియోజకవర్గమని, అతని ఆచూకీ కనుగొనటానికి సత్వరం చర్యలు తీసుకోవాలని ఎంపీ శోభా కోరారు. 58 ఏళ్ల సిద్దార్థ మాజీ ముఖ్యమంత్రి ఎస్ఎం కృష్ణ అల్లుడని, అతని కోసం కేంద్ర బలగాలతో గాలించాలని కోరు తూ ఎంపీ శోభా కేంద్రహోంశాఖ మంత్రికి వినతిపత్రాన్ని సమర్పించారు.

# నాసిక్ వద్ద గోదావరి వరద ఉధృతి

**అల్పపీడన ప్రభావంతో జోరుగా వానలు**

**నదీపరివాహక ప్రాంతాల ప్రజలకు హెచ్చరిక**

హైదరాబాద్,జూలై30 (ఆర్ఎన్ఎ): బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో రాష్ట్ర వ్యాప్తంగా వానలు దంచికొడుతున్నాయి. దీనికితోడు వాయువ్య బంగాళాఖాతంలోని ఉపరితల ఆవర్తనం.. ద్రోణి ప్రభావంతో.. రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి.దేశవ్యాప్తంగా కురుస్తున్న కుండపోత వర్షాలతో పలు రాష్ట్రాల్లో నదులు, వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. మహారాష్ట్రలో కుండపోత వర్షాలకు పలు ప్రాంతాలు నీటిమునిగాయి. నాసిక్ లో భారీ నుంచి అతిభారీ వర్షాలు పడుతున్నాయి. దీంతో మహారాష్ట్రలో ప్రవహిస్తున్న గోదావరి నదీ పరవళ్లు తొక్కుతున్నది. మొదటి ప్రమాద హెచ్చరిక దాటి ప్రవహిస్తోంది. నదీ పరివాహక ప్రాంతాల ప్రజల అప్రమతంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. ఉత్తర తెలంగాణలోని ఆదిలాబాద్, కొమురం భీం ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో భారీ వర్షాలు కురిసాయి. వాగులు వంకలు పొంగిపొర్లుతుండటంతో సమీప గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. అక్కడక్కడ పొంట పొలాలు నీట మునిగాయి. ఉపరితల ద్రోణి కారణంగా రాష్ట్రంలో నాలుగు రోజులుగా వానలు కురుస్తున్నాయి. మరో రెండు రోజులు కూడా విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నది. ఫలితంగా వర్షపాత లోటు క్రమేణ తగ్గుతున్నది. మరోవారం తర్వాత రుతుపవనాలు మరింత బలపడి భారీగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఉత్తర ఒడిశా, దానిని ఆనుకుని ఉన్న గాంగేటిక్ పశ్చిమబెంగాల్, జార్ఖండ్ ప్రాంతాల్లో సముద్రమట్టానికి 7.6 కిలోమీటర్ల ఎత్తు వరకు ఏర్పడిన ఉపరితల ఆవర్తనం స్థిరంగా కొనసాగుతున్నది. మరోవైపు దక్షిణ రాజస్థాన్ నుంచి ఒడిశా వరకు మధ్యప్రదేశ్, ఉత్తర ఛత్తీస్‌గఢ్ మీదుగా ఉపరితల ద్రోణి ఏర్పడింది. దీని ప్రభావంతో మరో రెండ్రోజుల వరకు తెలంగాణలో విస్తారంగా వానలు కురిసే అవకాశమున్నదని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు.. ఇక రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయి. మహబూబాబాద్ జిల్లాతో పాటు.. జగిత్యాల జిల్లా సారంగాపూర్, కొత్తగూడెం జిల్లా ములుగులో ఆరు సెంటీమీటర్ల చొప్పున వర్షం కురిసింది. వరంగల్ అర్బన్, కరీంనగర్, హుజూరాబాద్ జిల్లాలతోపాటు.. వరంగల్ రూరల్ జిల్లా పర్వతగిరి, మంచిర్యాల జిల్లా భీమిలిలో 5 సెంటీమీటర్ల వర్షం పడింది.

### చరిత్రలో నేటినిజం



కాం॥ ఆనాడే "కాంగ్రెస్"ను
కలు పెరుగని పోరు బాట నందించిన శ్రీ
"అలెనాక్టేవ్రాన్ హ్యూము"ను
పలు రీతుల ప్రస్తుతించి ప్రణామములనిడెదన్!!

(జులై 31 అలెన్ అక్టేవియన్ హ్యూమ్ పుణ్యతిథి..) –రాధశ్రీ

సెల్: 9494481210

# అసభ్యంగా ప్రవర్తించిన యువకుడి అరెస్ట్

హైదరాబాద్,జూలై30( ఆర్ఎన్ఎ): విధుల్లో ఉన్న ఎస్ఐ పట్ల అసభ్యంగా ప్రవర్తించిన యువకుడిని పోలీసులు అరెస్టు చేశారు. బోనాల వేడుకల్లో విధుల్లో ఉన్న ఎస్ఐ మహేంద్ర పట్ల మద్యం మత్తులో ఉన్న ఓ యువకుడు అసభ్యంగా ప్రవర్తించాడు. ఎస్ఐ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. సోమాజిగూడలో బ్యాంకులో పనిచేస్తున్న మల్కాజ్‌గిరికి చెందిన భాను ఆదివారం రాత్రి నల్లకుంటలోని స్నేహితులతో కలిసి మద్యం తాగి డ్యాన్స్ చేస్తూ అసభ్యంగా ప్రవర్తించాడు. సామాజిక మాధ్యమాల్లో అసభ్య ప్రవర్తన దృశ్యాలు వైరల్‌గా మారాయి. యువకుడిని అరెస్టు చేసిన పోలీసులు రిమాండ్‌కు తరలించారు.



హైదరాబాద్ దేవాదాయ శాఖ కార్యాలయంలో ఉన్న అమ్మవారి బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, కెవి రమణాచారి తదితరులు

# దేవాదాయశాఖ కార్యాలయంలో బోనాలు

**పాల్గొన్న మంత్రి,కెవి రమణాచారి**

హైదరాబాద్,జూలై30 (ఆర్ఎన్ఎ): ఆషాడ బోనాల సందర్భంగా బొగ్గులకుంటలోని దేవాదాయ శాఖ ప్రధాన కార్యాలయంలో బంగారు మైసమ్మ అమ్మవారికి మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు రమణ చారి పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. మంత్రి ఇంద్రకరణ్ రెడ్డికి అర్చకులు వేదమంత్రాలు, పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్, టీఎన్జీవోస్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, అర్చకులు, దేవాదాయ శాఖ ఉద్యోగుల జేఏసీ అధ్యక్షులు గంగు భానుమూర్తి, గంగు ఉపేంద్ర శర్మ, దేవాదాయ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కిడ్నాప్‌కుగురైన సోనీ క్షేమం

**- అద్దంకిలో వదిలేసి వెళ్లిన కిడ్నాపర్ రవిశంకర్**

**- హైదరాబాద్ చేరుకొని తల్లిదండ్రులకు సమాచారమిచ్చిన సోనీ**

**- హయత్ నగర్ పోలీస్ స్టేషన్‌కు తరలించిన పోలీసులు**

**- వైద్య పరీక్షల అనంతరం తల్లిదండ్రులకు అప్పగింత**

**- ఒంగోలులో పోలీసులకు పట్టుబడిన రవిశంకర్**

**- హైదరాబాద్ తరలించి విచారణ చేపట్టిన పోలీసులు**

హైదరాబాద్, జులై30(ఆర్ఎన్ఎ) : వారం రోజుల క్రితం హైదరాబాద్ నగరంలోని హయత్ నగర్‌లో అపహరణకు గురైన యువతి ఆచూకీ లభ్యమైంది. కిడ్నాపర్ రవిశంకర్ ఆమెను ప్రకాశం జిల్లా అద్దంకిలో వదిలేసి వెళ్లిపోయాడు. అక్కడి బయల్దేరిన యువతి మంగళవారం తెల్లవారుజామున హైదరాబాద్ చేరుకుంది. మహాత్మాగాంధీ బస్ స్టేషన్‌లో దిగింది. అక్కడ ఆమె చిన్ననాటి స్నేహితురాలు కలవడంతో ఆమె వద్ద ఫోన్ ద్వారా తల్లిదండ్రులకు సమాచారమిచ్చింది. దీంతో పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎంజీబీఎస్ చేరుకున్న పోలీసులు అమెను హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చారు. వైద్యపరీక్షల అనంతరం ఆమె తల్లిదండ్రులకు అప్పగించనున్నారు. అనంతరం సరూర్ నగర్ సీసీఎస్‌కు తరలించి విద్యార్థినికి కౌన్సిలింగ్‌ఇచ్చారు.

### పోలీసుల అదుపులో రవిశంకర్..

వారం రోజులకు పైగా సోనిని కిడ్నాప్ చేసి కారులో తప్పిన కిడ్నాపర్ రవిశంకర్ సోమవారం అర్థరాత్రి ప్రకాశం జిల్లా అద్దంకి వద్ద హైదరాబాద్ బస్సు ఎక్కించి వెళ్లారు. కాగా అక్కడి నుంచి రాష్ట్రం దాటి వెళ్లేందుకు ప్రయత్నించిన రవిశంకర్‌ను ఒంగోలులో రాచకొండ ఎస్ఓటీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అక్కడి నుంచి హైదరాబాద్‌కు తరలించారు. వివరాల్లోకి వెళితే.. గత బుధవారం బొంగులూరు రహదారిపై టీ దుకాణదారు వద్దకు వచ్చిన ఓ వ్యక్తి.. తన పేరు శ్రీధర్ రెడ్డి అంటూ పరిచయం చేసుకున్నాడు. తన తల్లి వైద్యురాలు.. తండ్రి న్యాయమూర్తి, సోదరుడు పోలీస్ కమిషనర్ అని చెప్పాడు. సచివాలయంలో ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ దుకాణ యజమానిని నమ్మించాడు. 21 ఏళ్ల తన కుమార్తెకు ఉద్యోగం కావాలని టీ దుకాణం నిర్వాహకుడు కోరాడు. దీంతో ఆ యువకుడు తన కారులో తండ్రీ కుమార్తెను నెక్లెస్ రోడ్డు, సచివాలయం పరిసర ప్రాంతాల్లో తిప్పాడు. తిరిగి వెళ్లే క్రమంలో ధ్రువీకరణ పత్రాల నకలు తేవాలని యువతి తండ్రికి చెప్పాడు. దీంతో అతడు కారు దిగగానే యువతితో పాటు ఆగంతకుడు కారులో పరారయ్యాడు. బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసుకున్న పోలీసులు వివిధ కోణాల్లో దర్యాప్తు చేశారు. ఐదు బృందాలుగా ఏర్పడి బెంగళూరు, చెన్నై, విజయవాడ, సూర్యాపేట తదితర ప్రాంతాల్లో గాలింపు చేపట్టారు. తాజాగా యువతి ఆచూకీ లభ్యం కావడంతో పోలీసులు, ఆమె తల్లిదండ్రులు ఊపిరిపీల్చుకున్నారు.

### కిడ్నాప్ అయినట్లు సోనీకి తెలియదా?

హైదరాబాద్ హయత్‌నగంలో సంచలనం సృష్టించిన బీ ఫార్మసీ విద్యార్థిని కిడ్నాప్ కేసులో ఎట్టకేలకు సుఖాంతం అయ్యింది. సోనీ క్షేమంగా బయటపడింది. మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ రవి శేఖర్‌ను పోలీస్‌లు అరెస్ట్ చేశారు. అయితే ఈ కేసులో సడెన్‌గా కొత్త ట్విస్ట్ చేసుకుంది. సోనీ స్నేహితురాలు మౌనీక ఇచ్చిన సమాధానంతో కీలక వ్యవహారం బయటపడింది. ఎంజీబీఎస్ బస్టాండ్‌లో సోనీని చిన్ననాటి స్నేహితురాలు మౌనిక కలవగా.. ఆమెకు తనను ఎవరూ కిడ్నాప్ చేయలేదని ఉదయం 5:30కి సోనీ చెప్పినట్లు మౌనీక చెబుతుంది. నేను తిరుపతి నుంచి వస్తున్నాను. ఉద్యోగం కోసం తిరుపతికి వెళ్లానని మౌనికకు సోనీ చెప్పినట్లు ఆమె వెల్లడించింది. తన ముఖ కవలికలు బట్టి ఆమె అసలు విషయం ఆమెకు తెలియదని అర్ధమవుతుంది అని మౌనీక చెప్పారు. అయితే 3:30 గంటలకు ఎంజీబీఎస్‌కు వచ్చిన సోనీ 5:30 వరకు పోలీసులకు కానీ, తల్లిదండ్రులకు కానీ ఎందుకు ఫోన్ చేయలేదనే విషయంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కిడ్నాప్ వ్యవహారం, టీవీలో హడావుడీ సోనీకి తెలియదని మౌనీక వెల్లడించింది. వారం రోజులు పాటు తిరుపతిలోనే ఉన్నానని సోనీ తనకు చెప్పిందని మౌనీక తెలిపింది. సంతకాల కోసం తిరగడం వల్లే వారం రోజులు ఉండవలిసి వచ్చిందని సోనీ తనకు చెప్పిందని మౌనీక చెప్పు కొచ్చింది.సోనీ కిడ్నాప్ కాలేదని అనుకుంటే 8రోజులు తనకు తెలియకుండా ఎక్కడ తిప్పారు? రవిశేఖర్ ఏం చేశాడు అనే విషయాలపై ఇప్పుడు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి

## గజేంద్రప్రసాద్ కిడ్నాప్ కేసును..
# ఛేదించిన పోలీసులు

**- స్నేహితుడే కిడ్నాప్ చేసినట్లు తేల్చిన పోలీసులు**

**- నలుగురు కిడ్నాపర్లు అరెస్ట్, ఇద్దరికి కోసం గాలింపు**

**- వ్యాపార లావాదేవీల క్రమంలోనే కిడ్నాప్ వ్యవహారం**

హైదరాబాద్, జులై30(ఆర్ఎన్ఎ) : హైదరాబాద్ నగరంలో ఆటో మొబైల్ ఫైనాన్స్ వ్యాపారవేత్త గజేందప్రసాద్ కిడ్నాప్ కేసును పోలీసులు ఛేదించారు. మంగళవారం నలుగురు కిడ్నాపర్‌లను అరెస్ట్ చేశారు. వ్యాపార లావాదేవీల క్రమంలో గజేంద్ర స్నేహితుడు అల్మా నాయకుడిగా వ్యవహరించి కిడ్నాప్ చేసినట్లుగా పోలీసులు తేల్చారు. నలుగురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు, మరో ఇద్దరి కోసం గాలిస్తున్నారు. కాగా ఆ కోటి రూపాయలు కిడ్నాపర్లకు ఎందుకు ఇవ్వాల్సి వచ్చింది? ప్రాణభయంతో ఇచ్చాడా? లేక మరేదైనా కారణాలున్నాయా..? కిడ్నాపర్లకు గజేంద్రను ఎందుకు కిడ్నాప్ చేయాలనుకున్నారు..? కేవలం డబ్బు కోసమేనా? లేక వ్యాపార లావాదేవీలతో పాటు మరేదైన కారణాలున్నాయా అనే కోణంలో పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. సోమవారం అర్థరాత్రి 11 గంటల సమయంలో వ్యాపారవేత్త గజేంద్ర తనను కొందరు వ్యక్తులు కిడ్నాప్ చేసేందుకు యత్నించారనీ వారినుంచి తాను తప్పించుకున్నాని పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. రాజేందప్రసాద్ వాంగ్మూలాన్ని పోలీసులు రికార్డ్ చేశారు. టీఎస్-09 ఎఫ్ ఏ 2131 బెంజ్ కారులో వచ్చిన దుండగులు రాజేందప్రసాద్ ను కిడ్నాప్ చేసేందుకు యత్నించారని..ఆరుగురు కిడ్నాప్ చేసే సమయంలో వారు రూ.3 కోట్లు ఇవ్వాలని తనను బెదిరించారని రాజేందప్రసాద్ పోలీసులకు తెలిపాడు. ఈ కేసు విషయంలో పోలీసులు పలు అనుమానాలను వ్యక్తం చేశారు. గజేంద్ర సోదరుడు ముంబై వ్యాపారవేత్తలకు రూ.23 కోట్లు ఇవ్వాల్సి ఉండగా అన్నదమ్ములిద్దరు ఆ అప్పును ఎగవేసేందుకు గజేంద్ర కిడ్నాప్ డ్రామా ఆడారని అనుమానించారు. ఈ క్రమంలో దర్యాప్తును ముమ్మరం చేయటంతో నలుగురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకుని మరో ఇద్దరి కోసం గాలిస్తున్నారు.

# పై బెర్తు నుంచి పడి మహిళకు గాయాలు

## చికిత్సకు తరలిస్తుండగా మృతి

బెంగళూరు,జూలై30(ఆర్ఎన్ఎ): రైలులో పై బెర్తు నుంచి దిగుతుండగా జారిపడి ఓ మహిళ మృతి చెందిన ఘటన బెంగళూరులోని సంగోళీ రాయన్న రైల్వేస్టేషన్‌లో చోటుచేసుకుంది. కోల్‌కతా వాసి అయిన సరస్వతీ బనిసల్ బెంగళూరులోని ఓ బ్యూటీ పార్లర్‌లో పనిచేస్తూ, ముంబయి వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. రైలు బెంగళూరు సమీపానికి రాగానే పై బెర్తులో ఉన్న సరస్వతి కిందకి దిగుతుండగా..ప్రమాదవశాత్తూ జారిపడారు. దీంతో ఆమె తలకి గాయమైంది. తోటి ప్రయాణికులు ఈ ఘటనకు సంబంధించి రైల్వే శాఖ ట్విటర్‌లో పోస్ట్ చేశారు. అధికారులు వెంటనే రైల్వే పోలీసులు, వైద్య సిబ్బందిని అప్రమత్తం చేశారు. వారంతా రైలు చేరుకోబోయే తర్వాతి స్టేషన్‌లో సిద్ధంగా ఉన్నారు. రైలు రాగానే డాక్టర్ స్నేహలత లోపలికి వెళ్లి బాధితురాలిని పరీక్షించారు. అప్పటికీ సరస్వతి సాధారణంగానే ఉన్నారు. మెరుగైన చికిత్స కోసం స్థానిక ఆసుపత్రికి తీసుకెళ్లారు. తీసుకెళ్తున్న క్రమంలోనూ తన లగేజీ జాగ్రత్త అంటూ పోలీసులకు సూచించారు. క్లినిక్‌కి వెళ్లిన తర్వాత ప్రాథమిక చికిత్స అందిస్తున్నప్పుడూ బాగానే స్పందించారు. కానీ, క్రమంగా సమయం గడుస్తున్న కొద్దీ సరస్వతి మాటలు తడబడడం మొదలయ్యింది. బెంగళూరులో ఎక్కడ ఉంటారు లాంటి చిన్న చిన్న ప్రశ్నలకు సైతం సరిగా సమాధానం ఇవ్వలేకపోయారు. దీంతో మెరుగైన చికిత్స కోసం కేసీ జనరల్ ఆసుపత్రికి తరలించాలని నిర్ణయించారు. వెంటనే వైద్య సిబ్బంది సాయంతో అంబులెన్సులో తీసుకెళ్లారు. మార్గం మధ్యలో ఆక్సిజన్ లెవల్స్ పడిపోసాగాయి. దీంతో వెంటనే ఆక్సిజన్ శాతాన్ని పెంచాలని సిబ్బందికి డాక్టర్ స్నేహలత ఫోన్ ద్వారా సూచించారు. ఆసుపత్రికి చేరుకోగానే కొన్ని ప్రాథమిక పరీక్షలు నిర్వహించిన వైద్యులు అప్పటికే సరస్వతి చనిపోయినట్లు ధ్రువీకరించారు. అయితే ఆమె మరణానికి కారణం ఏంటి అన్నది మాత్రం ఇంకా తెలియరాలేదు. వెన్నెముకలో లేదా మెదడులో బలమైన గాయం కావడం వల్లే ఆమె మరణించి ఉంటారని వైద్యులు అనుమానం వ్యక్తం చేశారు. శవపరీక్ష నివేదిక వచ్చిన తరవాతే ఆ విషయం తెలుతుందన్నారు. సరస్వతి పరిస్థితిపై ఆమె చెల్లిని పోలీసులు ఆరా తీశారు. రైలులో ప్రయాణించేవారు.. అనారోగ్య సమస్యలున్నట్లయితే, ముందు జాగ్రత్త చర్యగా మధ్య, పై బెర్తులను ఎంచుకోవద్దని వైద్యులు సూచిస్తున్నారు.

# మినీ ఎయిర్‌పోర్ట్‌పై మళ్లీ కదలిక

## భూములకు ధరలు వస్తాయన్న ఆశలో రైతులు

మహబూబ్‌నగర్,జూలై30(ఆర్ఎన్ఎ): జిల్లా ప్రజలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఎయిర్‌పోర్టు ఆశలకు మరోసారి ప్రయత్నాలు మొదలయ్యాయి. భూములు సర్వేతో మళ్లీ అధికారులు రానున్నట్లు సమాచారంతో ఇక్కడి రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తమ బూములకు రేట్లు పలుకుతాయన్న ధోరణిలో ఉన్నారు. రెండేళ్లక్రితం గుడిబండ వద్ద మినీ విమానాశ్రయం ఏర్పాటుకు ఆర్అండ్‌బీ, రెవెన్యూ శాఖల అధికారులు స్థలాన్ని పరిశీలించారు. అయితే విమానయాన శాఖ అధికారులు కూడా వస్తారని ప్రచారం జరిగినా వారు రాలేదు. దీంతో విమానాశ్రయం ఆశలపై అప్పట్లో నీళ్లు చల్లినట్లయింది. తాజాగా మరోసారి విమానాశ్రయం ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించేందుకు అధికారులు రానున్నట్లు రోడ్లు, భవనాల శాఖ అధికారులకు సమాచారం అందింది. దీంతో మళ్లీ ఎయిర్‌పోర్టు ఏర్పాటుపై ఆశలు చిగురించాయి. అడ్డాకుల మండలంలో మినీ విమానాశ్రయం ఏర్పాటు చేస్తామని రెండేళ్ల కిందట సీఎం కేసీఆర్ ప్రకటన చేశారు. ఆ వెంటనే రెవెన్యూ, రోడ్లు, భవనాల శాఖ అధికారులు అడ్డాకుల మండలం గుడిబండ వద్ద ఉన్న ప్రభుత్వ స్థలాలను పరిశీలించారు. గుడిబండ గ్రామం పక్కనే ఉన్న సర్వే నంబర్ 118లో ప్రభుత్వ స్థలాన్ని రెవెన్యూ అధికారులు పలుమార్లు పరిశీలిచారు. ఆర్అండ్‌బీ అధికారులు కూడా పరిశీలించి వెళ్లారు. ఆ తర్వాత మూసాపేట మండలంలోని తుంకినీపూర్, దాసర్‌పల్లి, వేముల, భూత్పూర్ మండలంలోని రావులపల్లి గ్రామాల వద్ద ఉన్న ప్రభుత్వ భూములను రెవెన్యూ అధికారులు పరిశీలన చేశారు. మూడు మండలాల్లో తిరిగిన రెవెన్యూ అధికారులు భూముల వివరాలు, మ్యాపులను ఉన్నతాధికారులకు పంపించారు. ఇక అంతటితోనే విమానాశ్రయం ఏర్పాటుకు స్థలాల పరిశీలన చేయడం ముగిసింది. అయితే అప్పట్లోనే రాష్ట్రంలో వేర్వేరు చోట్ల మూడు మినీ విమానాశ్రయాలను ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సుముఖత వ్యక్తం చేయడంతో పాలమూరుకు విమానాశ్రయం మంజూరు కాలేదు.

గుడిబండ వద్ద ఉన్న ప్రభుత్వ స్థలాలపై ఇటీవల వైమానిక శాఖ అధికారులు రోడ్లు, భవనాల శాఖ అధికారులతో ఆరా తీశారు. ఇక్కడ ఉన్న ప్రభుత్వ స్థలం, దాని చుట్టూ ఉన్న ప్రైవేటు భూముల వివరాలను సేకరించడంతో పాటు అధికారులు ఇటీవల స్థలాన్ని పరిశీలించారు. వైమానిక శాఖ అధికారులు కూడా ఇక్కడి స్థలాన్ని పరిశీలించడానికి త్వరలో రానుండటంతో మళ్లీ విమానాశ్రయ ఏర్పాటుపై ఆశలు చిగురిస్తున్నాయి. విమానాశ్రయం కోసం దాదాపు 500ఎకరాలు భూమి అవసరమైన నేపథ్యంలో సర్వే నంబర్ 118లో 70ఎకరాల భూమి అందుబాటులో ఉన్నట్లు సమాచారం. అయితే ఆ భూమిని కొందరు రైతులకు ప్రభుత్వం కేటాయించినా ఇప్పటి అవసరం దృష్ట్యా దాన్ని తిరిగి తీసుకునే అవకాశం ఉంది. ఎయిర్‌పోర్టుకు ఈ స్థలం అనుకూలంగా ఉన్నట్లు అధికారులు భావిస్తే చుట్టుపక్కల రైతుల ప్రైవేట్ భూములను సేకరించే అవకాశం ఉంటుంది. వైమానిక అధికారులు గుడిబండ వద్ద విమానాశ్రయ ఏర్పాటుకు స్థలాలను పరిశీలిస్తామని చెప్పారు

# ఉన్నావ్ బాధితురాలికి మెరుగైన చికిత్స

## మహిళాకమిషన్ ఛైర్‌పర్సన్ స్వాతి మలివాల్

న్యూఢిల్లీ,జూలై30(ఆర్ఎన్ఎ): ఉత్తర్‌ప్రదేశ్‌లోని రాయ్‌బరేలీలో రోడ్డు ప్రమాదానికి గురై ప్రస్తుతం లఖ్‌నవూలోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఉన్నావ్ అత్యాచార బాధితురాలిని దిల్లీ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ స్వాతి మలివాల్ పరామర్శించారు. బాధితురాలి పరిస్థితి విషమంగా ఉన్నందున మెరుగైన చికిత్స అందించేందుకుగాను వెంటనే దిల్లీకి తరలించాల్సిందిగా వైద్యులు సూచించినట్లు ఆమె పేర్కొన్నారు. 'ఉన్నావ్ అత్యాచార బాధితురాలిని, తన న్యాయవాదిని ఆస్పత్రిలో కలిశాను. వారిద్దరి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు చెప్పారు. మెరుగైన చికిత్స నిమిత్తం వారిని దిల్లీకి తరలించాల్సిందిగా వైద్యులు సూచించారు. వారి కుటుంబాలు కూడా అదే కోరుకుంటున్నాయి. ఆస్పత్రి మేనేజ్‌మెంట్‌తో నేను మాట్లాడుతున్నాను. వారిని దిల్లీ తీసుకెళ్లే బాధ్యత నేను తీసుకుంటాను' అని స్వాతి ట్విటర్‌లో పేర్కొన్నారు. న్నావ్ బాధితురాలు ప్రమాదానికి గురై కొన్ని గంటలు గడిచినా ఇంత వరకు ఆమె ఆరోగ్య పరిస్థితిపై యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం తెలుసుకున్నది లేదంటూ స్వాతి ఆరోపించారు. అయితే ఈ ప్రమాదం వెనకాల కుట్ర దాగి ఉందని.. ఇది ప్రమాదం కాదని.. బాధితురాలు, బాధితురాలి కుటుంబానికి న్యాయం చేసేవరకు కమిషన్ వారి వెంటే ఉంటుందని స్వాతి వివరించారు. 'ఇది కేవలం ఒక ప్రమాదం మాత్రమే అని డీజీపీ అంటున్నారు. యోగి ఆదిత్యనాథ్.. ఆస్పత్రికి వచ్చి బాధితురాలని చూడండి. నిందితుడి ఎమ్మెల్యే పదవి తీసేయండి. ఈ కేసును సుప్రీంకోర్టుకు బదిలీ చేయండి. 15 రోజుల్లోగా నిందితుడిని ఉరి తీయాలి. ఈ రోజు అతన్ని వదిలేస్తే దేశంలోని ఎంతో మంది నిర్భయలు నిరాశకు గురవుతారు' అని ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ని ట్యాగ్ చేస్తూ స్వాతి ట్వీట్ చేశారు.

# కాశ్మీర్ ప్రత్యేక అధికారాల్లో వేలు పెట్టొద్దు

## కేంద్రానికి ఎంపి ఫరూక్ అబ్దుల్లా వినతి

న్యూఢిల్లీ,జూలై30(ఆర్ఎన్ఎ): జమ్మూకశ్మీర్‌లో ఆర్టికల్ 35ఏ, ఆర్టికల్ 370ని రద్దు చేయరాదంటూ ఆ రాష్ట్ర ఎంపీ ఫారూక్ అబ్దుల్లా తెలిపారు. జమ్మూకశ్మీర్ రాష్ట్రానికి ఆ అధికరణలే ఫౌండేషన్ అని ఫారూక్ చెప్పారు.

ఆ రెండు ఆర్టికల్స్‌ను రద్దు చేయాల్సిన అవసరం లేదన్నారు. మేం హిందుస్తానీలమే అని, కానీ ఆర్టికల్ 35ఏ, ఆర్టికల్ 370 మాకు ముఖ్యమైనవని ఫారూక్ చెప్పారు. పార్లమెంట్ ఆవరణలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ అభిప్రాయాన్ని వెలుబుచ్చారు. కశ్మీర్‌లో ఆర్టికల్ 35ఏను ఎత్తివేసేందుకు కేంద్ర సర్కార్ ప్రయత్నాలు చేస్తున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అందుకే ఆ రాష్ట్రానికి అదనంగా పదివేల బలగాలను పంపినట్లు అనుమానిస్తున్నారు. ఆర్టికల్ 35ఏను రద్దు చేసేది లేదంటూ మాజీ సీఎం మెహబూబా ముఫ్తీ ఇప్పటికే హెచ్చరించారు. ఇదో ప్రత్యేక నిబంధన. జమ్మూకశ్మీర్ కోసం ఈ ఆర్టికల్‌ను రాజ్యాంగంలో పొందుపరిచారు. కశ్మీర్‌లో ఎవరు శాశ్వత నివాసితులో తేల్చేందుకు ఆర్టికల్ 35ఏను తీసుకొచ్చారు. కశ్మీర్‌లోని పర్మనెంట్ రెసిడెంట్స్‌కు ప్రత్యేక హక్కులను కూడా ఈ ఆర్టికల్ కల్పిస్తుంది. ఈ అధికరణ ప్రకారమే ప్రభుత్వ ఉద్యోగాల నియామకం జరుగుతుంది. స్థిరాస్థి కొనుగోలు కూడా జరుగాయి. ప్రజాసంక్షేమ పథకాల అమలు కూడా జరుగుతుంది. 1954లో ఈ ఆర్టికల్‌ను రాజ్యాంగంలో పొందుపరిచారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 370(1) (డీ) ప్రకారం కశ్మీర్ అంశంపై రాష్ట్రపతి ఆదేశాలు జారీ చేశారు. జమ్మూకశ్మీర్ రాష్ట్ర అంశంలో ఎవరైనా మార్పులు చేయాలంటే.. రాష్ట్రపతికి ప్రత్యేక హక్కులు కల్పించారు. ఆర్టికల్ 370 ద్వారా.. ఆర్టికల్ 35ఏ లాంటి కొత్త అధికరణలను తీసుకురావడం సరికాదు అని కోర్టులో కేసులు కూడా దాఖలు చేశారు. భారత రాజ్యాంగం ప్రకారం.. జమ్మూకశ్మీర్ రాష్ట్రానికి ఈ ఆర్టికల్ స్వయంప్రతిపత్తి హోదా కల్పిస్తుంది. రాజ్యాంగంలోని 21వ పార్ట్‌లో దీన్ని పొందుపరిచారు. ఆర్టికల్ 370 కింద కశ్మీర్‌కు ప్రత్యేక హోదా కల్పించారు. దేశంలోని మిగితా రాష్ట్రాలకు రాజ్యాంగ ప్రకారం కల్పించే సౌకర్యాలు కశ్మీర్‌కు వర్తించవు. ఆర్టికల్ 370 ప్రకారం.. రక్షణ, విదేశీ వ్యవహారాలు, ఆర్థిక, సమాచార అంశాలు మినహా.. మిగితా చట్టాల అమలు కోసం కశ్మీర్ రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తప్పనిసరి. ఆ రాష్ట్రం ఓకే అంటేనే.. అప్పుడు పార్లమెంట్ మిగితా చట్టాలను అమలు చేస్తుంది. అంటే ఈ ఆర్టికల్ ప్రకారం.. కశ్మీర్ ప్రజలు ప్రత్యేక చట్టం కింద జీవిస్తారన్న విషయం అర్థమవుతోంది. పౌరసత్వం, ప్రాపర్టీ ఓనర్‌షిప్, ప్రాథమిక హక్కులు కూడా కశ్మీర్‌కు భిన్నంగా ఉంటాయి. దీని ప్రకారం ఇతర రాష్ట్రాల ప్రజలు కశ్మీర్‌లో స్థిరాస్తులు కొనే అవకాశం ఉండదు. ఆర్టికల్ 370 ప్రకారం కశ్మీర్‌లో ఆర్థిక ఎమర్జెన్సీ విధించే అధికారం కూడా కేంద్రానికి ఉండదు. ప్రత్యేక చట్టాల అమలు కోసం తయారైన ఆర్టికల్ 370ని రద్దు చేయాలని బీజేపీ భావిస్తున్నదని కాశ్మీర్ నేతలు ఆందోళనవ్యక్తం చేస్తున్నారు.

ముస్లింల ఇళ్లలోంచి..

# గోవులను దూరం చేయాలి

## - బీజేపీ నేత బహదూర్ వివాదాస్పద వ్యాఖ్యలు

బారాబంకీ, జులై30(ఆర్ఎన్ఎ) : లవ్ జీహాద్ తరహాలోనే ముస్లింలకు చెందిన గోవులను వారికి దూరం చేయాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ గోవులను వెనక్కి తెచ్చేసుకోవాలని బీజేపీ నేత రంజిత్ బహదూర్ శ్రీవాస్తవ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. సోమవారం ఆయన మీడియాతో ఆయన మాట్లాడుతూ.. ముస్లింల ఇళ్లలోని గోవులను వెనక్కి తెచ్చుకోవాలన్నారు. మన అమ్మాయిలు వాళ్ల ఇళ్లకు వెళితే లవ్‌జీహాద్‌గా భావిస్తున్నామని, గోమాతలు వాళ్ల ఇంటికి వెళ్లడాన్ని కూడా లవ్ జీహాద్‌గా మనం పరిగణించలేమా? ఎట్టి పరిస్థితుల్లోనూ గోవులను ముస్లింలకు దూరం చేయాలని అన్నారు. గోమాత అనేది హిందువులకు ముఖ్యమని, హిందూ సంప్రదాయం ప్రకారం గోవులకు అంత్యక్రియలు జరగాలని అన్నారు. ఆవులు మనకు మాతృసమానం అని, మన తల్లులకు ఏవిధంగా సంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు చేస్తామో గోవులకు కూడా అలాగే చేయాలని బహదూర్ అన్నారు. ఆవుల కోసం శ్మశానవాటికలను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ముస్లింలు ఆవులకు బదులుగా మేకల పోషణ చేసుకోవాలని కూడా శ్రీవాత్సవ సూచించారు. హిందువులు పూజించే గోవుల పోషణను ముస్లింలు చేయడమంటే ఇది కచ్చితంగా లవ్ జీహాదే అవుతుందని, దీనికి నేను వ్యతిరేకిని అని వ్యాఖ్యానించారు.

# తెలంగాణలో పులుల సంఖ్య పెరిగింది

**- గతంలో 20ఉంటే.. ఇప్పుడు 26 పులులున్నాయి**

**- ప్రభుత్వం చేపట్టిన అటవీరక్షణ చర్యలవల్లే పులుల సఖ్య పెరిగింది**

**- అటవీ, పర్యావరణ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి**

హైదరాబాద్, జులై30(ఆర్ఎన్ఎ) : తెలంగాణలో పులుల సంఖ్య గతంకంటే ప్రస్తుతం పెరిగిందని, పులల సంఖ్య పెరగడం ఆహ్వానించదగ్గ పరిణామమని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి పేర్కొన్నారు. అంతర్జాతీయ పులుల దినోత్సవం సందర్భంగా 'ఆలిండియా టైగర్ ఎస్టిమేషన్ రిపోర్ట్-2018'ను సోమవారం ఉదయం ప్రధాని నరేంద్ర మోదీ విడుదల చేశారు. ఈ నివేదిక ప్రకారం తెలంగాణ అడవుల్లో 26 పులులు ఉన్నట్లు తేలిందని మంత్రి తెలిపారు. గతంలో 20 పులులు ఉన్నట్లు ఓ అంచనా ఉండేదని.. రాష్ట్ర ప్రభుత్వం, అటవీశాఖ చేపట్టిన అటవీ రక్షణ చర్యల వల్లే పులుల సంఖ్య పెరిగేందుకు దోహదపడ్డాయని మంత్రి పేర్కొన్నారు. వేటాడడం, అడవుల నరికివేత, ఆవాసాల విధ్వంసం, పర్యావరణ మార్పులు, మనిషి - పులుల మధ్య ఘర్షణ తదితర కారణాల వల్ల పులులు, ఇతర వన్యప్రాణులు అంతరించిపోతున్నాయని మంత్రి గుర్తు చేశారు. వన్యప్రాణులను రక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. వన్యప్రాణుల పట్ల మరింత బాధ్యతాయుతంగా మెలగాల్సిన అవసరం ఉందని మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి సూచించారు. తెలంగాణ ప్రభుత్వం వన్యప్రాణుల రక్షణ, అటవీ సంరక్షణ కోసం కఠిన చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. తెలంగాణలో ఉన్న రెండు పులుల సంరక్షణ కేంద్రాలకు కేంద్ర ప్రభుత్వం మంచి రేటింగ్‌ను ఇచ్చిందని, ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను అభినందించడం గొప్ప విషయమన్నారు. ఈ సందర్భంగా అటవీశాఖ అధికారులు, సిబ్బందిని మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి అభినందించారు.

# కేరళలలో దళిత మహిళా ఎమ్మెల్యేకు అవమానం

## ధర్నా చేసిన ప్రాంతాన్ని ఆవుపేడతో శుద్ధి చేసిన యూత్ కాంగ్రెస్ నేతలు

## ఫిర్యాదుతో ఎఫ్ఐఆర్ నమోదుచేసిన పోలీసులు

తిరువనంతపురం,జూలై30(ఆర్ఎన్ఎ): దళిత మహిళా ఎమ్మెల్యేకు కేరళలో అవమానం జరిగింది.ఆమె ధర్నా చేసిన ప్రాంతాన్ని ఆవు పేడతో యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు శుద్ధి చేసిన ఘటన కలకలం రేపింది.ఈ సంఘటన కేరళలోని త్రిశూరు జిల్లాలో శనివారం చోటు చేసుకుంది. సీపీఐ పార్టీకి చెందిన నత్తిక నియోజకవర్గం దళిత ఎమ్మెల్యే గీతా గోపి.. చేర్పు - త్రిపురాయర్ - గురువాయర్ రోడ్డు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో చేర్పులోని పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ కార్యాలయం వద్ద ఆమె ధర్నాకు దిగారు. అక్కడ కూర్చొని ఆమె నిరసన వ్యక్తం చేశారు. దీంతో ఆ రోడ్డు పనులను త్వరలోనే చేపడుతామని అధికారులు ఎమ్మెల్యేకు హామీ ఇవ్వడంతో ఆమె ధర్నా విరమించారు. ఎమ్మెల్యే గీతా గోపి అక్కడ్నుంచి వెళ్లిపోయిన అనంతరం.. అక్కడికి యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు చేరుకున్నారు. దళిత ఎమ్మెల్యే ధర్నా చేసిన ప్రాంతం అపరిశుభ్రంగా మారిందని వ్యాఖ్యానిస్తూ.. యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు ఆవు పేడతో శుద్ధి చేశారు. గీతా గోపి నియోజకవర్గ ప్రజలను మోసం చేస్తున్నారని కాంగ్రెస్ కార్యకర్తలు పేర్కొన్నారు. ఈ ఘటనపై ఎమ్మెల్యే గీతా గోపి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఇక ఈ విషయాన్ని సీఎం పినరయి విజయన్ దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే తెలిపారు.

## సంగారెడ్డి వార్తలు

# బోనాలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక

## -మెదక్ ఎంపీ ప్రభాకర్‌రెడ్డి



సంగారెడ్డి, జులై 30 (నేటినిజం ప్రతినిధి): బోనాలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం తూప్రాన్ మండలం ఇస్లాంపూర్‌లో జరిగిన బోనాల ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహంకాళమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మాట్లాడుతూ.. రాష్ట్రం ఏర్పడిన తర్వాత బోనాల పండగను రాష్ట్ర పండగగా గుర్తించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దని అన్నారు. గ్రామాల్లో బోనాల పండగ సరికొత్త శోభ సంతరించుకునేలా చేస్తోందన్నారు. కుటుంబసభ్యులంతా కలిసి అమ్మవారికి బోనాలు సమర్పించే తీరు ఆకట్టుకుంటోందని అన్నారు. అనంతరం ఎంపీ, జడ్పీ అధ్యక్షురాలు హేమలత గౌడ్, ఫుడ్ కార్పొరేషన్ ఛైర్మన్ ఎలక్షన్ రెడ్డి, తెరాస రాష్ట్ర నాయకుడు వంటేరు ప్రతాప్‌రెడ్డిలను జడ్పీటీసీ సభ్యురాలు రాణి, సర్పంచి సుకన్యలు సన్మానించారు. తెరాస నాయకులు సత్యనారాయణ గౌడ్, కృష్ణారెడ్డి, బొంది రవీందర్ గౌడ్, నందాల శ్రీనివాస్, పట్లూరి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచి కమ్మరి సత్యనారాయణ, పీఏసీఎస్ ఛైర్మన్ కొక్కొండ దీపక్‌రెడ్డి, కేంద్ర ఆహార భద్రత కమిటీ సభ్యుడు కొడిప్యాక నారాయణ గుప్త, యావాపూర్, ఎంపీటీసీ సభ్యుడు సంతోష్‌రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సినారె సేవలు చిరస్మరణీయం



సంగారెడ్డి, జులై 30 (నేటినిజం ప్రతినిధి): కవులు, రచయితలు సినారెను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని ప్రెస్ అకాడమీ సభ్యుడు అంజయ్య అన్నారు. బాల సాహిత్య రచయితల సంఘం ఆధ్వర్యంలో జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత సింగిరెడ్డి నారాయణరెడ్డి జయంతిని సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో సోమవారం నిర్వహించారు. ఆయన పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సాహిత్యంలో 18 ప్రక్రియల్లో రచనలు చేసిన ఘనత సినారెకు దక్కుతుందన్నారు. స్వచ్ఛమైన తెలుగు భాషను రచనలుగా చేసి నవ సాహితీ లోకాన్ని సృష్టించారన్నారు. తెలంగాణ సారస్వత పరిషత్ అధ్యక్షుడిగా మాతృభాష పరిరక్షణకు కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో బాల సాహితీవేత్త రాజేశం, రచయితలు రామచంద్రమూర్తి, పరశు రాములు, రాజ్‌కుమార్, శ్రీనివాస్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిక్స్‌డు డిపాజిట్లపై ఎస్‌బిఐ వడ్డీ రేట్ల తగ్గింపు

న్యూఢిల్లీ,జూలై30(ఆర్ఎన్ఎ): ప్రభుత్వ రంగ అతిపెద్ద బ్యాంక్ ఎస్‌బీఐ ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీరేట్లను తగ్గించింది. మిగులు ద్రవ్యం, తగ్గుతున్న వడ్డీరేట్లను ఇందుకు కారణంగా చూపింది.179 రోజుల్లోపు తక్కువ కాలపరిమితి కలిగిన డిపాజిట్లపై 50 నుంచి 75 బేసిస్ పాయింట్లను తగ్గించింది. ఆపై కాలపరిమితి కలిగిన రిటైల్ డిపాజిట్లపై 20 బేసిస్ పాయింట్లు.. బల్క్ సెగ్మెంట్‌లో 35 బేసిస్ పాయింట్లు తగ్గించింది. రూ.2కోట్లు ఆపై బల్క్ డిపాజిట్లపైనా వడ్డీరేట్లను తగ్గిస్తున్నట్లు ఎస్‌బీఐ వెల్లడించింది. సవరించిన వడ్డీరేట్లు ఆగస్టు 1 నుంచి అమల్లోకి రానున్నట్లు తెలిపింది. ఇప్పటి 7 రోజుల నుంచి 45 రోజుల కాలపరిమితి కలిగిన డిపాజిట్లపై 5.75 శాతం అందిస్తున్న వడ్డీని 5శాతానికి ఎస్‌బీఐ తగ్గించింది. 46 నుంచి 179 కాలపరిమితి డిపాజిట్లపై 6.25 శాతం ఉన్న వడ్డీ రేటును 5.75 శాతనికి, 180 నుంచి 210 రోజుల కాలపరిమితి డిపాజిట్లపై 10 బేసిస్ పాయింట్లు కోత విధించి 6.25 శాతం వడ్డీ అందించనుంది. 211 రోజుల నుంచి ఏడాది డిపాజిట్లపై 6.40గా ఉన్న వడ్డీ రేటును 6.25 శాతానికి తగ్గించింది. ఏడాది నుంచి రెండేళ్ల కాలపరిమితి ఉన్న డిపాజిట్లపై 7శాంగా ఉన్న వడ్డీ రేటును 6.80 శాతంతగ్గించింది. 10 ఏళ్ల వరకు కాలపరిమితి కలిగిన డిపాజిట్లపై మార్పులు చేసింది. చివరి సారిగా ఈ ఏడాది మే నెలలో ఎస్‌బీఐ వడ్డీరేట్లను సవరించింది.

# సైకత శిల్పి సుదర్శన్ పట్నాయక్‌కు అరుదైన గౌరవం

## ప్లాస్టిక్ నిషేధంపై సైకత శిల్పానికి అవార్డు

భువనేశ్వర్,జూలై30(ఆర్ఎన్ఎ): ప్రముఖ సైకత శిల్ప కళాకారుడు సుదర్శన్ పట్నాయక్ అంతర్జాతీయ శాండ్ ఆర్ట్‌లో పీపుల్స్ చాయిస్ బహుమతిని గెలుపొందాడు. జలాన్ని ప్లాస్టిక్ ఏ విధంగా కాలుష్యం చేస్తుందనేపై సైకత శిల్పం రూపొందించాడు. దీంతో పాస్లిక్ బారి నుంచి సముద్రాలను కాపాడుకోవాలంటూ మెసేజ్‌తో పిలుపునిచ్చాడు. ఇసుకలో గీసిన ఆ శిల్పాన్ని చూసిన నెటిజన్లు ప్రశంసిస్తున్నారు. ప్లాస్టిక్ కాలుష్యాన్ని తగ్గించి జలాలను కాపాడుకుందామని మెసేజ్ తో కూడిన ఆర్ట్ ను ఇసుకలో గీయడంతో వీక్షకులు అభినందిస్తున్నారు. తాను గీసిన శిల్పాల ద్వారా ప్రజలలో అవగాహన తీసుకొస్తున్నాడు పట్నాయక్. అమెరికాలోని బోస్టన్ నగరంలో జులై 26 నుంచి జులై 28 వరకు శాండ్ ఆర్ట్ ఫెస్టివల్ జరిగింది. ఈ వేడుకలలో ప్రపంచం మొత్తంలో 15 మంది సైకత శిల్పులు పాల్గొన్నారు. జ్యూరీ చాయిస్ అవార్డు కెనడా గెలుచుకోగా స్కల్ప్ చర్ చాయిస్ అవార్డు బెల్జియం దక్కించుకుంది. ప్రపంచలో 60 అంతర్జాతీయ వేడుకలలో పట్నాయక్ సైకత శిల్పాలు రూపొందించి బహుమతులను కూడా పొందాడు. గతంలో సైకత శిల్పి పేరు ప్రఖ్యాతలు తెచ్చికున్నందకు పద్మ శ్రీ అవార్డుతో పట్నాయక్‌ను భారత ప్రభుత్వం సత్కరించింది. అత్యధిక సైకత శిల్పాలు వేసిన కళాకారుడిగా పట్నాయక్ గిన్నిస్ బుక్ రికార్డులోకి ఎక్కాడు.

## వరంగల్ అర్బన్ వార్తలు

# వీధి వ్యాపారుల అభ్యున్నతికి చర్యలు

**2014 చట్టం అమలుకు వరంగల్, సిద్దిపేట ఎంపిక**

**-కేంద్ర గృహ నిర్మాణ శాఖ సహాయ కార్యదర్శి సంజయ్‌కుమార్**

వరంగల్ అర్బన్, జులై 30 (నేటినిజం ప్రతినిధి): వ్యాపారుల హక్కులను గుర్తించి, వారి జీవనోపాధి పెంపుదలకు 2014లో రూపొందించిన వీధి వ్యాపారుల చట్టాన్ని ఆదర్శంగా అమలు చేసేందుకు రాష్ట్రంలో వరంగల్, సిద్దిపేట నగరాలను కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసిందని కేంద్ర గృహనిర్మాణ శాఖ సహాయ కార్యదర్శి సంజయ్‌కుమార్ తెలిపారు. వీధి వ్యాపారుల చట్టం అమలు, భవిష్యత్తు ప్రణాళిక చర్యలను తెలుసుకునేందుకు సంజయ్‌కుమార్ నగరానికి విచ్చేశారు. సోమవారం ఉదయం వరంగల్ అర్బన్ జిల్లా కలెక్టరేట్‌లో సమావేశమయ్యారు. జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్, గ్రేటర్ మేయర్ గుండా ప్రకాశ్‌రావు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్, కమిషనర్ రవికిరణ్‌ఉన్నారు. సంజయ్‌కుమార్ మాట్లాడుతూ వీధి వ్యాపారుల భద్రత, సంరక్షణకు నగరంలో తీసుకుంటున్న చర్యలు బాగున్నాయని కితాబిచ్చారు. మిషన్ మోడ్‌లో వీధి వ్యాపారుల అభ్యున్నతికి కృషి చేస్తున్న రాష్ట్రాలకు రూ.10 కోట్లు, రూ.5కోట్లు, రూ.3 కోట్ల చొప్పున మొదటి మూడు స్థానాలకు నగదు అవార్డులను కేంద్రం అందిస్తుందన్నారు. దీని ద్వారా వచ్చే నిధులతో నగరంలో వీధి వ్యాపారుల సంక్షేమానికి ప్రతిపాదనలు రచించాలని కోరారు. నగర కమిటీ ద్వారా వీధి వ్యాపారులను గుర్తించి సర్టిఫికెట్లు, లైసెన్సులు జారీ చేయాలని సూచించారు. ప్రస్తుతం రూపొందించిన జాబితాలో పేర్లు లేని వారు వెంటనే పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. నగరంలో హాకర్ల జోన్ల ఏర్పాటుకు అనువైన స్థలాలు గుర్తించేందుకు నిపుణుల సంస్థను ఏర్పాటు చేయాలని సంజయ్‌కుమార్ కోరారు. వీధి వ్యాపారులకు సామాజిక భద్రత పథకాలు వర్తింపజేయాలని, ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, ఆరోగ్యశ్రీ, మాతా శిశు సంక్షేమ పథకాలు, జీవిత బీమా, బ్యాంకుల ద్వారా రుణాలు, విద్యా సదుపాయాలు కల్పించాలన్నారు. వృత్తి నైపుణ్యాన్ని పెంచేందుకు శిక్షణ ఇస్తారన్నారు. రుణాల మంజూరుకు రుణ మేళాలు నిర్వహించాలన్నారు.

**3,451 మంది గుర్తింపు: అర్బన్ జిల్లా కలెక్టర్ జీవన్‌పాటిల్**

నగరంలో మెప్మా ద్వారా నిర్వహించిన సర్వేలో 3451 మంది వీధి వ్యాపారులను గుర్తించామని, వీరందరికి గుర్తింపు కార్డులు జారీ చేశామని అర్బన్ జిల్లా కలెక్టర్ జీవన్‌పాటిల్ వెల్లడించారు. 1566 మందికి పొదుపు ఖాతాలు, 1526 మందికి సామాజిక భద్రత పథకాలు వర్తింపజేస్తున్నట్లు వివరించారు. మెప్మా ద్వారా 15 కామన్ ఇంటరెస్ట్ గ్రూపులు ఏర్పాటు చేశామని, రెండు గ్రూపులకు రూ.2.50 లక్షల చొప్పున లింకేజీ రుణాలు అందించామన్నారు. రూ.1.18 కోట్లతో ఆరు చోట్ల వీధి వ్యాపారుల మార్కెట్లను ఏర్పాటు చేశామన్నారు. మేయర్ గుండా ప్రకాశ్‌రావు మాట్లాడుతూ వీధి వ్యాపారుల కేంద్రాల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. వరంగల్‌ను ప్లాస్టిక్ రహిత నగరంగా మార్చేందుకు వ్యాపారులు భాగస్వాములు కావాలన్నారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ మహా నగరంలో 21 చోట్ల హాకర్ల జోన్లు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించామని, వివిధ కారణాలతో కొన్నిచోట్ల ఇబ్బందులు వచ్చాయన్నారు. సుబేదారి సెంటర్‌లో ఆటవీ శాఖ కార్యాలయం ముందు 80 మంది వీధి వ్యాపారులకు షెడ్లు నిర్మిస్తుంటే అభ్యంతరాలు తెలిపారన్నారు. ప్రతి వీధి వ్యాపారికి గుర్తింపు కార్డులు జారీ చేయాలని కోరారు. ఈ సమావేశంలో మెప్మా పీడీ కృష్ణవేణి, డీసీపీ కేఆర్.నాగరాజు, ఎస్ఈ భిక్షపతి, ఆరోగ్యాధికారి డాక్టర్ రాజారెడ్డి, వీధివ్యాపారుల నగర కమిటీ ప్రతినిధులు ఎండీ.సత్తార్, ఎండీ.ఇస్మాయిల్, పద్మ, రసూల్, లింగమూర్తి, స్వరూప, ప్రకాశమ్మ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ అధ్యక్ష స్థానానికి ప్రియాంక బెటర్

న్యూఢిల్లీ,జూలై30(ఆర్ఎన్ఎ): కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి ప్రియాంకా గాంధీనే మేలని పంజాబ్ సీఎం అమరీందర్ సింగ్ అభిప్రాయపడ్డారు. రాహుల్ గాంధీ స్థానంలో ప్రియాంకానే సరిపోతారని ఆయన అన్నారు. అయితే ఎవరు అధ్యక్షుడన్నది కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఆ నిర్ణయం తీసుకుంటుందన్నారు. ఈ అంశంలో సీడబ్ల్యూసీదే తుది నిర్ణయమన్నారు. పార్టీ అధ్యక్ష బాధ్యతలు ప్రియాంకాకు అప్పగిస్తే బాగుంటుందని ఇటీవలే మరో సీనియర్ నేత శశిథరూర్ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. పార్టీకి పునర్జీవం పోసేందుకు డైనమిక్ నేత అవసరమని, ప్రియాంకాకు దేశ సమస్యల్ని అర్థం చేసుకుని, స్పందించే తెలివి, తత్వం ఉందని, విజయం కోసం ఆమె ఎటువంటి సవాలునైనా స్వీకరిస్తారని అమరీందర్ అన్నారు. ఇప్పటికే పలువురు నేతలు ప్రియాంకనాయకత్వం కావాలని సూచించారు.

# ముఖేశ్ గౌడ్‌కు కాంగ్రెస్ సీనియర్ల నివాళి

**కుటుంబ సభ్యులకు పరామర్శ**

హైదరాబాద్,జూలై30(ఆర్ఎన్ఎ): మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత ముఖేశ్ గౌడ్ మృతి పట్ల కాంగ్రెస్ నేతలు సంతాపం తెలిపారు. అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూసినట్టు సమాచారం తెలుసుకున్న కాంగ్రెస్ నేతలు గులాం నబీ ఆజాద్, ఉత్తమ్‌కుమార్ రెడ్డి, జానారెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, షబ్బీర్ అలీ, పొన్నాల లక్ష్మయ్య తదితరులు హుటాహుటిన జూబ్లీహిల్స్‌లోని ఆస్పత్రి వద్దకు చేరుకున్నారు. ముఖేశ్ గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించి.. వారిని ఓదార్చారు. ఈ సందర్భంగా జానారెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. ముఖేశ్ గౌడ్ కాంగ్రెస్ పార్టీకి గొప్ప సైనికుడిలా పనిచేశారని కొనియాడారు. నల్గొండ జిల్లాకు ఆయన ఇన్‌ఛార్జి మంత్రిగానూ పనిచేశారని గుర్తు చేసుకున్నారు. ఆయన కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# పుట్టిన రోజు వేడుకల్లో విషాదం

**యువకుడి దారుణ హత్య**

ముంబై,జూలై30(ఆర్ఎన్ఎ): పుట్టిన రోజు వేడుకల్లోనే 27 ఏళ్ల ఓ యువకుడు దారుణ హత్యకు గురైన ఘటనకలకలం రేపింది. స్నేహితలుసమక్షంలోనే అతను హత్యకు గురికావడం అనుమానాలకు తావిస్తోంది. ఆదివారం సాయంత్రం ముంబైలోని ఓ పార్కులో ఈ సంఘటన చోటుచేసుకుంది. మృతుడిని నితీశ్ సావంత్‌గా గుర్తించారు. ఘటన జరిగిన సమయంలో అతడు తన స్నేహితులతో కలిసి జన్మదిన వేడుకలు జరుపుకుంటున్నాడు. దీనిపై పోలీస్ ఇన్‌స్పెక్టర్ ప్రతాప్ భోస్లే మాట్లాడుతూ... రాత్రి 9:30 గంటల సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. 7 నుంచి 8 మంది ఘటనా స్థలంలో ఉన్నారు. పోస్టుమార్టం నివేదిక అందిన తర్వాత మరిన్ని వివరాలు వెల్లడవుతాయని పేర్కొన్నారు. నాలుగైదు రోజుల క్రితమే మృతుడు నితీశ్ ఓ వ్యక్తితో ఘర్షణ పడినట్టు ప్రాథమిక విచారణలో తేలిందని ఇన్‌స్పెక్టర్ వెల్లడించారు. బహుశా వాళ్లే మరి కొంతమందిని తీసుకొచ్చి ఈ హత్యకు పాల్పడి ఉండవచ్చని ఆయన పేర్కొన్నారు. ఐపీసీ 302 కింద కేసు నమోదు చేసి విచారణ చేపట్టామన్నారు.

## తాగినమత్తులో పామును కొరికేసిన యువకుడు

**ఆస్పత్రికి తరలింపు..పరిస్థితి విషమం**

లక్నో,జూలై30(ఆర్ఎన్ఎ): మద్యం మత్తులో ఉన్న ఓ యువకుడిని పాము కాటేసింది.. దీంతో తిరిగి ఆ పామును ముక్కలు ముక్కలుగా కొరికేశాడు ఆ వ్యక్తి. ఈ సంఘటన ఉత్తరప్రదేశ్‌లోని ఎటవా జిల్లాలోని ఓ గ్రామంలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. రాజ్ కుమార్ అనే యువకుడు ఆదివారం రాత్రి పీకల దాకా మద్యం సేవించి ఇంటికి వచ్చాడు. కాసేపటికే పాము అతన్ని కరిచింది. దీంతో కోపంతో రగిలిపోయిన ఆ యువకుడు.. తిరిగి ఆ పామును ముక్కలు ముక్కలుగా కొరికేసి కసి తీర్చుకున్నాడు. తీవ్ర అస్వస్థతకు గురైన రాజ్‌కుమార్‌ను ఆయన తండ్రి ఆస్పత్రికి తీసుకెళ్లాడు.

# ధవళేశ్వరం వద్ద గోదావరి ఉధృతం

**ఎగువన వర్షాలతో పెరుగుతున్న వరద**

**16 గిరిజన గ్రామాల ప్రజల్లో ఆందోళన**

రాజమండ్రి,జూలై30(ఆర్ఎన్ఎ): ఎగువన వర్షాలతో గోదావరి నీటిమట్టం పెరుగుతుంది. ధవళేశ్వరం ప్రాజెక్టు వద్ద ప్రస్తుత నీటిమట్టం 9.30 అడుగులకు చేరింది. 175 గేట్లు స్వల్పంగా ఎత్తి 70వేల క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల చేశారు. సాయంత్రానికి వరద ఉధృతి మరింత పెరిగే అవకాశం ఉంది. ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలకు గోదావరిలో క్రమంగా వరద పెరుగుతోంది. ధవళేశ్వరం కాటన్ ఆనకట్ట వద్ద 3.22 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉంది. 9.3 అడుగుల నీటిమట్టం నమోదైనట్లు అధికారులు తెలిపారు. తూర్పుగోదావరి జిల్లాలోని మిగిలిన ప్రాంతాల్లోనూ వరద తీవ్రంగా ఉంది. గోదావరి డెల్టా కాల్వకు 4700 క్యూసెక్కుల నీటిని విడుదల చేయగా.. మిగిలిన నీరు సముద్రంలోకి పోతోంది. గతంతో పోల్చుకుంటే ఇది సాధారణ ప్రవాహమే అయినప్పటికీ పోలవరం ప్రాజెక్టు కాఫర్ డ్యాంల వల్ల వరద ప్రవాహం మందగించింది. దీంతో పశ్చిమ గోదావరి జిల్లాలోని పోలవరం, తూర్పుగోదావరి జిల్లాలోని దేవీపట్నం మండలాల్లోని కొన్ని గ్రామాలు ముంపు బారిన పడే అవకాశముందని అధికారులు భావిస్తున్నారు. బూరుగుబొందు, తొయ్యేరు తదితర గ్రామాల పంటపొలాల్లోకి ఇప్పటికే వరద నీరు వచ్చి చేరింది. పూడిపల్లి వద్ద సీతపల్లి వాగుకు గోదావరి వరద పోటెత్తింది. దీంతో కచ్చులూరు నుంచి కొండమొదలు వరకు 16 గిరిజన గ్రామాల ప్రజల్లో ఆందోళన నెలకొంది. ముందస్తు చర్యల్లో భాగంగా ఆయా గ్రామాలకు అధికారులు విద్యుత్ సరఫరా నిలిపివేశారు. కరెంట్ లేకపోవడంతో కిరోసిన్ పంపిణీ చేయాలని స్థానికులు కోరుతున్నారు. గోదావరి నీటికి ఇంద్రావతి వరద తోడవ్వడంతో ఉధృతి మరింత పెరిగే అవకాశముందని జలవనరుల శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. దీంతో కాటన్ బ్యారేజీ వద్ద 5 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చే అవకాశముందని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇరు జిల్లాల యంత్రాంగం అప్రమత్తమైంది. ముంపునకు గురయ్యే అవకాశమున్న గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.గోదావరికి వరద పోటెత్తడంతో తూర్పుగోదావరి జిల్లా పి.గన్నవరం నియోజకవర్గ పరిధిలోని నాలుగు గ్రామాలు జలదిగ్బంధమయ్యాయి. వరద ఉధృతికి వశిష్ట గోదావరి పాయలోని బూరుగులంక వద్ద ఉన్న రహదారి గట్టు తెగిపోయింది. దీంతోపాటు పెదపూడిలంక, బుడిమిడిలంక, అరిగెలవారిపేట వాసులకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. నాటుపడవలపై ప్రాణాలు పణంగా పెట్టి రాకపోకలు సాగిస్తున్నారు. పాఠశాల విద్యార్థులు కూడా ప్రాణాలకు తెగించి ప్రయాణిస్తున్నారు. ఏటా సెప్టెంబరులో సొంతడబ్బుతో మట్టి కట్ట నిర్మించుకోవడం.. సీజన్‌లో అది కొట్టుకుపోవడం రివాజుగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వారధి నిర్మించాలని కోరుతున్నారు.

# మోడీ అద్భుతమైన నాయకుడు

**దేశాన్ని ముందుకు నడపాలన్న నిరంతర తపన ఆయనది: సోము**

విజయవాడ,జూలై30(ఆర్ఎన్ఎ): ప్రధాని మోడీ అద్భుతమైన నాయకుడని, దేశ ప్రగతి కోసం నిరంతరంగా శ్రమిస్తున్న నేతని బిజెపి నేత, ఎమ్మెల్సీ సోము వీర్రాజు అన్నారు. ఆయన నిరంతరం దేశాన్ని బాగుచేయడమెలా, ఈ దరిద్రాన్ని వదిలించడం ఎలా అని ఆలోచిస్తున్నారని అన్నారు. అలాంటి సమయంలో మనమంతా కూడా ఆయనకు చేదోడువాదోడుగా ఉండాలని పునరుద్ఘాటించారు. రాజకీయాల్లో ఉండే చాలా మంది వ్యక్తులు తమ కుటుంబాల్లోని రాజకీయ నాయకులు ద్వారా వచ్చినవారేనని, కానీ బిజెపిలో వంశపారంపర్యంగా వచ్చినవారు తక్కువన్నారు. తాము మాత్రం క్రమశిక్షణ, కృషి, పట్టుదలతో రాజకీయాల్లోకి వచ్చి, అంచెలంచెలుగా ఎదిగామని తెలిపారు. భారత శక్తి ఏమిటో ప్రధాని మోదీ ప్రపంచానికి తెలియజెప్పారని అన్నారు. జీవితంలో క్రమశిక్షణ ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. దీర్ఘకాలిక సుఖాల కోసం స్వల్పకాలిక కష్టాలు తప్పవన్నారు. అతి సామాన్యుడికి ప్రధాని స్థాయికి తెచ్చిన పార్టీ బిజెపి అని అన్నారు. మోదీ భారత్ శక్తిని ప్రపంచానికి తెలిపారని, ఈ దేశానికి మోదీ అవసరం చాలా ఉందన్నారు. పటడంలో ఎన్డీఎ చిత్తశుద్ధితో పనిచేస్తోందిన అన్నారు.

## బైక్ అదుపుతప్పి వ్యక్తికి గాయాలు

ఒంగోలు,జూలై30(ఆర్ఎన్ఎ): బైక్ అదుపుతప్పి రోడ్డు డివైడంను ఢీకొనడంతో వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటన సోమవారం అద్దంకిలో చోటు చేసుకుంది. పట్టణానికి చెందిన కొల్ల రామాంజనేయులు నడుపుతున్న బైక్ అదుపుతప్పి రోడ్డు డివైడర్ ను ఢీకొనడంతో, రామాంజనేయులుకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే వ్యక్తిని అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడి నుండి మెరుగైన వైద్య సేవల కోసం ఒంగోలు కిమ్స్‌కు తరలించారు. అయితే అంబులెన్స్‌లో డీజిల్ లేక మొరాయించడం విశేషం

# విద్యారంగాన్ని నీరుగార్చిన గతప్రభుత్వం

**సర్కార్ స్కూళ్ల మూత..ప్రైవేట్ స్కూళ్ల మోత**

**అసెంబ్లీలో కొత్త బిల్లుపై చర్చలో సిఎం వైఎస్ జగన్**

**పలు బిల్లులకు శాసనసభ ఆమోదం**

హైదరాబాద్,జూలై29(ఆర్ఎన్ఎ): చదువుకోవడం పిల్లల హక్కు. పేదరికం నుంచి బయటపడేసే ఆయుధం చదువు అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. పాఠశాల విద్య నియంత్రణ, పర్యవేక్షణ కమిషన్ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం తెలిపింది. బిల్లుపై జరిగిన చర్చ సందర్భంగా సీఎం వైఎస్ జగన్ మాట్లాడుతూ.. 'ఒక పద్ధతి ప్రకారం ప్రభుత్వ స్కూళ్లను నీరుగారుస్తూ వచ్చారు. రేషనలైజేషన్ పేరుతో ప్రభుత్వ స్కూళ్లను మూసేశారు. ప్రైవేట్ పాఠశాలల్లో భారీగా ఫీజులు పెంచినా పట్టించుకోలేదు. ప్రతి ప్రైవేట్ స్కూల్‌లో 25శాతం సీట్లు ఉచితంగా ఇవ్వాలి. చదువు అనేది ప్రతి ఒక్కరికీ అందుబాటులోకి రావాలి. కమిషన్ చెప్పిన మాట వినకపోతే స్కూళ్లను సీజ్ చేస్తామని జగన్ వివరించారు. అంతకుముందు జరిగినచర్చలో స్వాతంత్య్రం వచ్చిననాటి నుంచి విద్యావ్యవస్థ పడిలేస్తోందని, ఈ నేపథ్యంలో విద్యావ్యవస్థలో ఉన్నత ప్రమాణాలను తీసుకురావాల్సిన అవసరముందని అధికారపార్టీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. పాఠశాల విద్య పర్యవేక్షణ, నియంత్రణ కమిషన్ బిల్లుపై ఏపీ అసెంబ్లీలో సోమవారం చర్చ జరిగింది. ఈ చర్చలో చెవిరెడ్డి మాట్లాడుతూ.. విద్యావ్యవస్థ ప్రస్థానం సరైనమార్గంలో సాగలేదని, విద్యావ్యవస్థను కొందరు అభివృద్ధిపథంలో నడిపితే.. మరికొందరు నిర్వీర్యం చేశారని అన్నారు. గత చంద్రబాబు హయాంలో నాలుగు వేలకుపైగా ప్రభుత్వ పాఠశాలలు మూతబడ్డాయని తెలిపారు. చంద్రబాబు ప్రభుత్వం ప్రైవేటు స్కూళ్లకు విచ్చలవిడిగా అనుమతులిచ్చిందని మండిపడ్డారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ.. ప్రైవేటు విద్యాసంస్థలు నిబంధనలను ఏమాత్రం పట్టించుకోవడం లేదని, ఫీజుల పేరిట జలగలు రక్తం పీల్చినట్టు.. ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు డబ్బులు పిండుకుంటున్నాయని, దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు అనేక అవస్థలు పడుతున్నారని తెలిపారు. ÷రాష్ట్రంలోని పాఠశాలలు, ఉన్నత విద్యా సంస్థల్లో అత్యున్నత ప్రమాణాల సాధన దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. ప్రతి విద్యా సంస్థ ప్రభుత్వ నిబంధనల మేరకు మౌలిక సదుపాయాల కల్పన, ఫీజుల వసూలు, ఉన్నత ప్రమాణా లను పాటించేందుకు వీలుగా పాఠశాల విద్య, ఉన్నత విద్యలకు వేర్వేరుగా ప్రత్యేక కమిషన్లను ఏర్పాటు చేయనుంది. ఈ మేరకు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి ఆదిమూలపు సురేశ్ శుక్రవారం శాసనసభలో బిల్లులను ప్రవేశపెట్టారు. హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తులు చైర్మన్లుగా ఉండే ఈ కమిషన్లలో ఆయా రంగాల్లో నిపుణులు, మేధావులను సభ్యులుగా నియమించనున్నారు. రెండు కమిషన్లకు సివిల్ కోర్టు అధికారాలుంటాయి. అత్యున్నత ప్రమాణాలతో విద్యను అందించడం, విద్యా సంస్థల్లో చేరికలు పెంచడం, డ్రాపవుట్లు తగ్గించడం, సుస్థిర విద్యాభివృద్ధి సాధన, లక్ష్యాల సాధన దిశగా విద్యార్థులకు అవకాశాలు కల్పించడం ఈ బిల్లుల ఉద్దేశమని ప్రభుత్వం తెలిపింది.

భూ యజమాన్య హక్కుల బిల్లుకు ఆమోదం

భూ యజమాన్య హక్కుల బిల్లును ఏపీ అసెంబ్లీ సోమవారం ఆమోదించింది. డిప్యూటీ సీఎం, స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రి పిల్లి సుభాష్ చంద్రబోస్ ఈ బిల్లును అసెంబ్లీ ప్రవేశపెట్టారు. ఈ బిల్లుపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూవివాదాలకు శాశ్వత పరిష్కారం తీసుకొచ్చేందుకు ఈ బిల్లు తెచ్చినట్టు తెలిపారు. భూములకు సంబంధించిన అక్రమ రిజిస్ట్రేషన్లకు అడ్డుకట్ట వేస్తామని ఆయన తెలిపారు. రిజిస్ట్రేషన్లలో అక్రమాలు జరగనివ్వమని అన్నారు. ఇదిలావుంటే శాసనసభ సోమవారం 8 కీలక బిల్లులకు ఆమోదం తెలిపుతూ, శాసనమండలి సభను మంగళవారానికి వాయిదా వేసింది. సభలో ఆమోదం పొందిన బిల్లులు ఇలావున్నాయి. వెనుకబడిన కులాలకు శాశ్వత కమిషన్ ఏర్పాటు చేస్తూ పెట్టిన బిల్లుకు ఆమోదం.మహిళలకు నామినేటెడ్ పదవులు, కాంట్రాక్టులు, సర్వీసుల్లో 50 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ప్రవేశపెట్టిన బిల్లుకు ఆమోదం.బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు నామినేటెడ్ పనులు, కాంట్రాక్టులు, సర్వీసుల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రవేశపెట్టిన బిల్లుకు ఆమోదం. పరిశ్రమలు,కర్మాగారాలలో 75 శాతం ఉద్యోగాలు స్థానికులకే కల్పిస్తూ ప్రవేశ పెట్టిన బిల్లుకు ఆమోదం. ఏపీ మార్కెట్ చట్ట సవరణ బిల్లుకు ఆమోదం. స్వదేశంలో తయారైన విదేశీ మద్యం, విదేశీ మద్య వ్యాపార చట్ట సవరణ బిల్లుకు ఆమోదం.

# కర్నాటక వ్యవహారాలు చెప్పుదామనుకున్నా!

**కానీ అంతలోనే పెద్దన్న కన్ను మూశారు**

**జైపాల్ అంతిమయాత్రలో పాడె మోసిన స్పీకర్ రమేశ్ కుమార్**

హైదరాబాద్,జూలై30(ఆర్ఎన్ఎ): కర్నాటక వ్యవహారాలను పెద్దన్నజైపాల్ రెడ్డికి వివరించాలన్న తనకోరికనెరవేరకుండానే ఆయన స్వర్గస్థులు అయ్యారని ఆ రాష్ట్ర శాసనసభ స్పీకర్ రమేశ్ కుమార్ అన్నారు. కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ దివంగత నేత జైపాల్ రెడ్డి తనకు సోదర సమానులని రమేశ్ కుమార్ తెలిపారు. ఆయన ఆదర్శాల కోసం నిలిచారని కొనియాడారు. హైదరాబాద్ నెక్లెస్ రోడ్డులో పీవీ ఘాట్ సమీపంలో నిర్వహించిన అంత్యక్రియల్లో జైపాల్ రెడ్డి పాడెను రమేశ్‌కుమార్ మోశారు. ఈ సందర్భంగా జైపాల్ రెడ్డితో తనకు ఉన్న అనుబంధాన్ని నెమరువేసుకున్నారు. తమది 35 ఏళ్లకు పైబడిన అన్నదమ్ముల బంధమన్నారు. ఇది కేవలం రాజకీయాలకు మాత్రమే పరిమితం కాలేదని.. వ్యక్తిగతంగానూ తనను గైడ్ చేసేవారని చెప్పారు. తనను మందలించడం, ప్రోత్సహించడం చేసేవారన్నారు. ఆయన మరణంతో ఇంట్లో పెద్ద దిక్కు పోయినట్టనిపిస్తోందన్నారు. జైపాల్ రెడ్డిది అసమాన తెలివి అని కొనియాడారు. కర్ణాటక గొడవంతా పూర్తిచేసుకొని రావాలని.. కర్ణాటక అసెంబ్లీలో తాను వ్యవహరించిన తీరుపై జైపాల్ రెడ్డికి వివరించాలని వద్దామనుకున్నానన్నారు. కానీ భగవంతుడు తనకు ఆ ఛాన్స్ ఇవ్వలేదని ఆవేదన వ్యక్తంచేశారు. జైపాల్ రెడ్డి తనకు ఓ మెంటార్ అన్నారు. కష్టకాలంలో సైతం తప్పులు చేయకూడదని.. సిద్ధాంతిక నిబద్ధతతో ఉండాలని చెప్పిన మహానుభావుడన్నారు. పొట్ట పోసుకోవడానికి, వేషాలు వేయడానికి రాజకీయాల్లోకి వచ్చినవారు కాదని.. నమ్మిన సిద్ధాంతాలు, ఆదర్శాల కోసం చివరి క్షణం వరకూ నిలబడ్డారని కొనియాడారు. రోజుకో వేషం మార్చేవారు మనకు దండిగా కన్పిస్తున్నారని.. పదవుల కోసం పార్టీలు బదలాయించలేదన్నారు. కష్టాల కోసం తమ విలువలను కోల్పోలేదన్నారు. అసమ్మతి ఎమ్మెల్యేలపై అనర్హత వేటు నిర్ణయంపై స్పందించడానికి ఇది సందర్భం కాదన్నారు. యువతరానికి మార్గదర్శకంగా ఉండాలనే ఉద్దేశంతోనే తానీ పనిచేశానన్నారు. ఇలాంటిది కావాల్సిందేనని.. ఇప్పటికే లేటయిందని చాలా మంది అంటున్నారని.. తన నిర్ణయానికి మద్దతు పలుకుతున్నారని రమేశ్ కుమార్ వివరించారు.

# క్రమంగా పెరుగుతున్న గోదావరి

**ఎగువన వర్షాలతో అప్రమత్తం**

**సింగరేణిలో నిలిచిన బొగ్గు ఉత్పత్తి**

భద్రాద్రి కొత్తగూడెం,జూలై30(ఆర్ఎన్ఎ): జిల్లాలో ఎడతెరపిలేకుండా వర్షాలు కురుస్తుండటంతో గోదావరి నీటిమట్టం క్రమక్రమంగా పెరుగుతోంది. బొగ్గు గనిలో నీరు నిలిచిపోయి విధులకు తీవ్ర ఆటంకం కలుగుతోంది. భద్రాచలం వద్ద ప్రస్తుతం గోదావరి నీటిమట్టం 25 అడుగులుగా ఉంది. దీంతో తాలిపేరు ప్రాజెక్టుకు సంబంధించిన 15 గేట్లను అధికారులు ఎత్తివేశారు. 38,115 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల చేశారు. రాష్ట్రంలో వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి. ఎగువ ప్రాంతాలైన బయ్యారం, గుండాల, ఇల్లెందు మండలాల్లో నాలుగు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల పరిధిలోని కిన్నెరసాని ప్రాజెక్టు నిండుకుండను తలపిస్తున్నది. రిజర్వాయర్ పూర్తిస్థాయి నీటిమట్టం 407 అడుగులు గాను.. 389.4 నీటిమట్టం అడుగులకు చేరింది. ఇన్ ఎ÷-లో 4 వేల క్యూసెక్కులు ఉన్నది. చర్ల మండల పరిధిలోని తాలిపేరు ప్రాజెక్టుకు వరద తాకిడి తగ్గుతున్నది. 21 గేట్ల ద్వారా 68,800 క్యూసెక్కులను గోదావరిలోకి విడుదలచేయగా, సాయంత్రానికి వరద ఉధృతి తగ్గడంతో 15 గేట్ల ద్వారా 37,700 క్యూసెక్కులను వదులుతున్నారు. ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో సోమవారం భారీ వర్షాలు కురిశాయి. ఆయా జిల్లాల్లోని వాగులు పొంగిపొర్లడంతో సమీప గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. అక్కడక్కడ పంట పొలాలు నీటమునిగాయి. పలుచోట్ల పాత ఇండ్లు కూలిపోగా, మరికొనిచోట్ల పాక్షికంగా దెబ్బతిన్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్ణశాలలోగల నారచీరెల ప్రాంతంలోని సీతమ్మవాగుపై నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి నీట మునిగింది. ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో కురుస్తున్న వర్షాలకు దుమ్ముగూడె, భద్రాచలం వద్ద గోదావరిలోకి భారీగా వరద చేరుతున్నది. పర్ణశాలలోని నారచీరెల ప్రాంతంలో సీతమ్మవాగుపై రూ.30 లక్షలతో నిర్మిస్తున్న బ్రిడ్జి నీట మునిగింది. పర్ణశాల ప్రాంతంలోని ప్రగళ్లపల్లి పంచాయతీ, సున్నంబట్టి గ్రామాల్లోని వాగులు పొంగి పొలాల్లోకి నీరు చేరింది. అశ్వాపురంలో ఇసుక వాగు, సుద్దవాగులు పొంగి ప్రవహిస్తుండటంతో ఎలకలగూడెం, కొత్తూరు, గొందిగూడెం, మనుబోతులగూడెం గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. కొత్తగూడెం పట్టణంలోని మొర్రేడు వాగులోకి భారీగా నీరు చేరింది. దుమ్ముగూడెం మండలంలోని కే లక్ష్మీపురం, గౌరారం, పైడాకుల మడుగు, తోగ్గూడెం, సుజ్ఞానపురం, ఈతలబోరు, సంగెం గ్రామాల మధ్యలో చిన్నగుబ్బలమంగి వాగు పొంగడంతో రాకపోకలు స్తంభించాయి. కిన్నెరసాని, మల్లన్నవాగు, ఏడుమలకల వాగు, దున్నపోతుల వాగు, నడివాగు, తొట్టి వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. మల్లన్నవాగు దాటి మండల కేంద్రానికి వెళ్లడానికి సోమవారం ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు. ములుగు జిల్లాలో ఐదు రోజులుగా వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షంతో జిల్లాలోని పలు చెరువుల్లోకి నీరు పెద్ద ఎత్తున చేరడంతో వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పలు మండలాల్లో పూరిండ్లు నేలమట్టమయ్యాయి. వాజేడు మండలం బొమ్మనపల్లి వాగులో కొట్టుకుపోయిన ఇర్ప రామ్మూర్తి మృతి చెందాడు. వాజేడు మండలంలోని గుండ్లవాగు, కొంగాలా, అల్లి వాగులు భారీ నీటితో ప్రవహిస్తున్నాయి. వెంకటాపురం(నూగూరు) మండలంలో పాలెం రిజర్వాయర్‌కు భారీ ఎత్తున నీరు చేరుకోగా పాలెం రిజర్వాయర్‌కు గండి పడే ప్రమాదం నుంచి స్థానిక రెవెన్యూ సిబ్బంది అప్రమత్తమై ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారు. తాడ్వాయి మండలంలో ఆదివారం నుంచి సోమవారం వరకు 85.4 మిల్లీ మీటర్లు నమోదు కాగా మండలంలోని జంపన్నవాగు పొంగి ప్రవహిస్తున్నది. భద్రాద్రి వద్ద గోదావరిలో వరద ఉధృతి రోజురోజుకు పెరుగుతున్నది. వరద ప్రవాహం సాయంత్రం ఆరు గంటలకు 24 అడుగులకు చేరింది. ఇవాళ 30 అడుగులకు చేరుకునే అవకాశం ఉన్నదని అధికారులు తెలిపారు. 43 అడుగులకు చేరితే మొదటి ప్రమాద హెచ్చరిక జారీచేస్తామన్నారు. వరద పెరిగితే ఏజెన్సీ గ్రామాలకు జలగండం పొంచి ఉన్నది.

# కడెం ప్రాజెక్టుకు పెరుగుతున్న వరద

నిర్మల్,జూలై30(ఆర్ఎన్ఎ): జిల్లాలోని కడెం ప్రాజెక్టుకు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. ప్రాజెక్టులోకి 50వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతోందని నీటిపారుదల శాఖ అధికారులు తెలిపారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 700 అడుగులు కాగా, ప్రస్తుతం ప్రాజెక్టులో 693 అడుగులకు నీరు చేసుకుంది.

మరికొద్ది గంటల్లోనే ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరుకుంటుంది. ఐదు గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదులుతున్నట్లు అధికారులు తెలిపారు.

## ములుగు

# ఉమ్మడి వరంగల్ జిల్లాలో జోరుగా వానలు

### వాగులు వంకలకు వరదనీరు

ములుగు,జూలై30(నేటినిజం ప్రతినిధి): కన్నాయిగూడెం మండలం గంగారం సమీపంలో దేవాదుల ఇన్ టేక్ వెల్ వద్ద నీటిమట్టం 77.50 మీటర్లకు చేరుకున్నది. ఛత్తీస్‌గఢ్ సరిహద్దులను తాకుతూ గోదావరి నిండుగా ప్రవహిస్తున్నప్పటికీ ఒక మోటర్ ద్వారానే నీటిని భీం ఘనపూర్‌లోని రిజర్వాయర్‌కు పంప్ చేస్తున్నారు. గోదావరి జలాలు వృథాగా పోతున్నాయి. తుపాకులగూడెం బరాజ్ వద్ద కూడా గోదావరి ఉగ్ర రూపం దాల్చింది. ఛత్తీస్‌గఢ్ సరిహద్దువైపు నిర్మాణదశలో ఉన్న పియర్స్ ముంపునకు గురయ్యాయి. రామన్నగూడెం పుష్కరఘాట్ సమీపంలోకి గోదావరి చేరుకుంది. మంగపేట మండలంలోని కమలాపురం ఇన్‌టేక్‌వెల్, మంగపేట పుష్కరఘాట్ వరకు గోదావరి ప్రవహిస్తున్నది. వాజేడు మండలంలోని పేరూరు, వాజేడు, పూసూరు బ్రిడ్జి, ఎడ్జర్లపల్లి వద్ద గోదావరి పరవళ్లు తొక్కుతున్నది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో నాలుగురోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తున్నది. జిల్లాలో సగటు వర్షపాతం 38.76 మి.మీటర్లు కాగా, అత్యధికంగా కాటారంలో 60.2 మి.మీ. వర్షపాతం నమోదైంది. మహాముత్తారం మండలంలో దౌతుపల్లి వాగు తెగిపోయింది. కనుకునూరు, పెగడపల్లి, సింగంపల్లి వాగులు, గణపురం మండలంలో మోరంచవాగు, పలిమెల మండలంలో వాగులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. జనగామ జిల్లాలో చిరుజల్లులు కురుస్తున్నాయి. బచ్చన్నపేట మండలంలో పెంకుటిల్లు కూలింది. వరంగల్ అర్బన్ జిల్లాలో ముసురుకున్నది. హసన్‌పర్తి మండలం నాగారం, కమలాపూర్ మండల కేంద్రంలోని చెరువులకు వరద భారీగా వస్తున్నది. సోమవారం జిల్లా వ్యాప్తంగా 52.7 మి.మీ. వర్షపాతం నమోదైంది. వరంగల్ రూరల్ జిల్లాలో సోమవారం కూడా పలుచోట్ల వర్షం కురిసింది. పాకాల సరస్సు, చలివాగు ప్రాజెక్టుల్లోకి భారీగా వరద చేరుతున్నది.

### పీహెచ్‌సీని తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో

**–పీహెచ్‌సీ వద్ద వర్షానికి పడిపోయిన చెట్టును నరికిస్తున్న అప్పయ్య**

ములుగు,జూలై30(నేటినిజం ప్రతినిధి): మంగపేట ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని డీఎంహెచ్‌వో అల్లెం అప్పయ్య సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులు పరిశీలించారు. సాధారణ ప్రసవాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ.. వర్షాకాల సీజన్‌లో వైద్యులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్యం అందించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసూతి అయ్యేలా గ్రామాల్లో అవగాహన కల్పించాలని సూచించారు. మూడు రోజుల క్రితం వర్షాలకు పీహెచ్‌సీ ముందున్న భారీ వృక్షం కూలి ప్రహరీపై పడింది. దీంతో విద్యుత్తు తీగలు తెగిపోయిన విషయం తెలిసిందే. ఆయన దగ్గరుండి పడిపోయిన చెట్టు కొమ్మలను నరికించి శుభ్రం చేయించారు. అసుపత్రిలోని కొంతభాగం విద్యుత్తు సరఫరా నిలిచిపోవడంతో ట్రాన్స్‌కో ఎస్ఈతో మాట్లాడి విద్యుత్తును పునరుద్ధరించేలా చేస్తానన్నారు. ఆసుపత్రి ముందున్న మరో రెండు చెట్లు పడిపోయేటట్లు ఉండటంతో ప్రమాదం జరగకముందే వాటిని తొలగించాలని వైద్యాధికారిణి యమునకు సూచించారు. అనంతరం హరితహారం కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో వైద్యాధికారిణి యమున, సీహెచ్‌వో సత్యవతి, హెచ్‌వీ లక్ష్మి, హెచ్ఈవో బాబురావు, హెల్త్ అసిస్టెంట్ మోతీలాల్, సిబ్బంది రమ తదితరులు పాల్గొన్నారు.

## ఇంకా జాడలేని ఫార్మసీ విద్యార్థిని కిడ్నాపర్

హైదరాబాద్,జూలై30(ఆర్ఎన్ఎ): హయత్‌నగర్ పీఎస్ పరిధిలో వారం రోజుల క్రితం కిడ్నాప్ కు గురైన బి ఫార్మసి విద్యార్థిని సోనీ ఆచూకీ ఇంతవరకూ దొరకలేదు. బొంగుళూర్ గేట్ వద్ద మోస్ట్ వాంటెడ్ కిడ్నపర్ రవిశంకర్ చేతిలో కిడ్నాప్ అయిన ఆ యువతి మిస్సింగ్ పోలీసులకు ఇంకా మిస్టరీగానే ఉంది.కిడ్నాపర్ల ఆచూకీ పై రోజుకో కొత్త అంశం తెరపైకి వస్తోంది. కిడ్నాపర్ నల్లమల్ల అడవుల్లో, కడప జిల్లా ఒంటిమిట్ట దగ్గర ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందినట్లు తెలిసింది. రవిశంకర్ ఆచూకీ కోసం పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో అతని కోసం పలు పోలీస్ బృందాలు గాలిస్తున్నాయి. హైదరాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్ వరకు అనుమానం వచ్చిన ప్రతి కల్లాని కలెక్ట్ చేస్తున్నారు. కిడ్నాపర్ ని పట్టించిన వారికి రాచకొండ కమిషనర్ రూ. 1లక్ష నజరానా ప్రకటించిన సంగతి తెలిసిందే.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

ముంబయి,జూలై30(ఆర్ఎన్ఎ): దేశీయ స్టాక్‌మార్కెట్లు సోమవారం నష్టాల్లో ట్రేడింగ్‌ను ముగించాయి. ముఖ్యంగా ఆటోమొబైల్ రంగ సంస్థల షేర్లు భారీగా నష్టపోయాయి. మార్కెట్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 206 పాయింట్లు నష్టపోయి 37,675 వద్ద, నిఫ్టీ 93పాయింట్లు నష్టపోయి 11,191 పాయింట్ల వద్ద ట్రేడవుతోంది. టాటామోటార్స్, వేదాంత, బజాజ్ ఆటో, హీరోమోటోకార్ప్, మారుతీ షేర్లు భారీగా నష్టపోయాయి. నిఫ్టీలోని అన్ని విభాగాలు నష్టాల్లోనే ట్రేడయ్యాయి. ఆటో రంగం షేర్లు 3శాతం, మెటల్ ఇండెక్స్ రంగం షేర్లు 2శాతం నష్టాలను నమోదు చేశాయి. నేడు నెరొలాక్, డీఎల్ఎఫ్ వంటి కంపెనీల షేర్లు నష్టపోతున్నాయి. ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు 5శాతం నష్టపోయి రూ.435 మార్కును తాకాయి. బ్యాంక్ జూన్ త్రైమాసానికి రూ.1,908కోట్ల మేరకు లాభాలను ప్రకటించింది. గత ఏడాది ఇదే సీజన్లో రూ.120 కోట్లు నికర నష్టాన్ని ప్రకటించింది. ఆటో రంగ షేర్లు అత్యధికంగా నష్టాల్లో ఉండటంతో ఆ రంగానికి చెందిన సూచీ 52వారాల కనిష్టాన్ని తాకింది. వాహనాలకు డిమాండ్ తగ్గడం, రెగ్యులేటరీ ఒడిదొడుకుల కారణంగా ఈ పరిస్థితి నెలకొంది.

# ఉమ్మడి ఆదిలాబాద్‌లో విస్తృతంగా వర్షాలు

### గోదావరికి పెరుగుతున్న వరదనీరు

### ధర్మపురి వద్ద గోదావరికి ఉధృతంగా వరద

ఆదిలాబాద్/కరీంనగర్, జూలై30(ఆర్ఎన్ఎ): ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో నిర్మల్ జిల్లా కడెం ప్రాజెక్టుకి ఇన్‌ఫ్లో క్రమక్రమంగా పెరుగుతోంది. మరోవైపు వర్షాల కారణంగా మంచిర్యాల జిల్లాలోనూ వాగులు, వంకలు పొంగుతున్నాయి. ఓపెన్ కాస్ట్ గనుల్లో బొగ్గు ఉత్పత్తి పూర్తిగా నిలిచిపోయింది. కుంటాల, పొచ్చెర, గాయత్రి జలపాతాలకు సందర్శకుల తాకిడి పెరుగుతోంది.మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల పరిధిలోని సింగరేణిలో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం

టర్లు వర్షపాతం నమోదైంది. ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా రెండ్రోజులుగా భారీ వర్షం పడుతుంది. సోమవారం కురిసిన భారీ వర్షానికి చెరువులు, వాగులు పొంగిపొర్లుతుండగా కాల్వలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. జైనథ్ మండలం సాత్నాల ప్రాజెక్టులోకి 299.90 క్యూసెక్కుల ఇన్ఎ÷-లో కొనసాగుతుండగా, తాంసి మండలం మత్తడి ప్రాజెక్టులో 68 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతున్నది. కుంటాల, పొచ్చర, కనకాయి జలపాతాలు జలకళను సంతరించు కున్నాయి. మహారాష్ట్ర సరిహద్దులో ఉన్న పెన్‌గంగా నది ప్రవాహం పెరిగింది. నార్నూర్ మండలం మల్లంగి పంచాయతీ పరిధిలోని బారిక్‌రావుగూడ వద్ద రోడ్డుపై నుంచి వాగు ప్రవహిస్తుండటంతో ఆ గ్రామానికి రాకపోకలు నిలిచిపోయాయి. ఇంద్రవెల్లి మండలంలోని వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తుండగా చిక్‌మాన్ ప్రాజెక్టు నిండుకుండలా మారింది. ఆదిలాబాద్, గుడిహత్నూర్, నార్నూర్, ఇంద్రవెల్లి మండలాల్లో పంట పొలాల్లోకి వర్షం నీరు నిలిచింది. సిరికొండ మండలంలోని వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. అత్యధికంగా ఇచ్చోడ మండలంలో 89.4 మి.మీ. వర్షం కురిసింది. ÷ఎమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తూనే ఉన్నాయి. దహెగాం మండలంలోని ఎర్రవాగు పొంగడం తో పది గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. చింతల మానెపల్లి లో రెండు వాగులు పొంగడంతో రెండు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. కౌటా ల మండలం ముత్యంపేట్‌లో పలు ఇండ్లల్లోకి వరద చేరింది. పెంచికల్‌పేట్‌లోని పెద్దవాగు పొంగడంతో దహెగాం మండలానికి రాకపోకలు నిలిచిపోయాయి. చింతలమానెపల్లి మండలంలో దిండ వాగు, రుద్రపూర్ వాగు పొంగడంతో దిండ, రుద్రాపూర్ గ్రామాలకు, బాలాజీ అనుకోడ వాగు పొంగడంతో రవీంద్రనగర్‌కు, దహెగాం మండలంలో ఎర్రవాగు పొంగడంతో తాత్కాలిక వంతెన తెగి తొమ్మిది గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. మంచిర్యాల జిల్లాలో నాలుగు రోజులుగా వర్షాలు కురుస్తున్నాయి. వేమనపల్లి మండలంలో బద్దవెల్లి వాగుపై ఏర్పాటు చేసిన తాత్కాలిక వంతెన తెగిపోవడంతో ముల్కలపేట, రాచర్ల, ఎంచపల్లి, జనగామ గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా సోమవారం వర్షం పడింది. జగిత్యాల జిల్లాలో రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. అలాగే ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో ధర్మపురి వద్ద గోదావరికి వరద పెరుగుతున్నది. దేవాలయ సిబ్బంది, పోలీసులు భక్తులను లోతు ప్రాంతానికి స్నానాలకు వెళ్లకుండా అప్రమత్తం చేస్తున్నారు. గోదావరి ప్రవాహంలో బ్రహ్మగుండం, సత్యవతి గుండాలు పూర్తిగా మునిగిపోయాయి. శివపంచాయతనంపై నుంచి గోదావరి ప్రవహిస్తున్నది. ఐదురోజులుగా ఎడతెరిపిలేని వర్షాలకు గోదావరి ఉప్పొంగుతున్నది. కరీంనగర్ జిల్లాలో నాలుగు రోజులుగా ముసురు పడుతున్నది. సైదాపూర్ మండలంలోని సోమారం కల్వర్టు మీదుగా నీరు ప్రవహిస్తున్నది. వీణవంకలో పలు గ్రామాలకు వెళ్లే రోడ్లు జలమయమయ్యాయి. చిగురుమామిడి మండలం రేకొండలో 3ఇండ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి.

# ఎల్లంపల్లికి భారీగా వరదనీరు

### జలకళను సంతరించుకున్న సుందిళ్ల

కరీంనగర్,జూలై30 (ఆంఎన్ఎ): ఎల్లంపల్లి ప్రాజెక్టుకు వరద నీరు భారీగా వచ్చి చేరుతోంది. ప్రస్తుతం ప్రాజెక్టు నీటి మట్టం 141.09 మీటర్లుగా ఉంది. పూర్తిస్థాయి నీటిమట్టం 148 మీటర్లు. ప్రస్తుతం నీటి నిలువ 6.1921 టీఎంసీలుగా ఉంది. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 20.175 టీఎంసీలు. ప్రస్తుతం ప్రాజెక్టులోకి 30,028 క్యూసెక్కుల వరద కొనసాగుతుంది. మరోవైపు సుందిళ్ల బరాజ్ జలకళతో తలపిస్తున్నది. కాసిపేటలోని అన్నారం పంపుహౌస్‌లో నాలుగు మోటర్లు రోజుకు ఒక టీఎంసీ చొప్పున ఎత్తిపోస్తుండడంతో బరాజ్‌లో నీటినిల్వ 5.82 టీఎంసీలకు చేరుకున్నది. దిగువన మేడిగడ్డ బరాజ్ లో 4.584 టీఎంసీల నీటినిల్వ ఉన్నది. అన్నారం బరాజ్‌లో 7.77 టీఎంసీలుగా నమోదైంది. సుందిళ్ల బరాజ్ బ్యాక్‌వాటర్ గోలివాడ పంప్‌హౌస్‌కు ఇప్పటికే చేరగా, తాజాగా మరోసారి ఫోర్‌బేలోకి వదిలారు. దీంతో గోలివాడ పంపుహౌస్‌లో 1వ నంబర్ మోటర్ ను పరీక్షి వెట్ ఏర్పాట్లుచేస్తున్నారు. కాళేశ్వరం అధికారులు అక్కడే ఉంచి పర్యవేక్షిస్తున్నారు. సుందిళ్లలోకి అనుకున్నంత నీరు చేరుతుండడంతో అన్నారం పంప్‌హౌస్‌లోని రెండో నంబర్ మోటర్‌ను నిలిపివేశారు. పంపులను సిద్ధంచేసే క్రమంలో ఐదో మోటర్ వెట్న్‌క్రు ఏర్పాట్లుచేస్తున్నారు. ÷ూష్ట్రంలో పడుతున్న వర్షాలతోపాటు ఎగువన మహారాష్ట్రలో కురుస్తున్న వర్షాల ప్రభావంతో మేడిగడ్డ బరాజ్‌లో క్రమంగా నీటి నిల్వ పెరుగుతున్నది. ప్రాణహిత నుంచి ప్రవాహం పెరుగటంతో పంప్ హౌస్‌లోని 3, 4, 5, 6వ నంబర్ మోటర్ల ద్వారా ప్రాణహిత జలాలను గ్రావిటీ కెనాల్ ద్వారా అన్నారం బరాజ్‌కు తరలించారు. ప్రాణహిత ప్రవాహం పెరిగితే మరిన్ని మోటర్లను ఆన్ చేయనున్నారు. గోదావరి బేసిన్‌లో ఈసారి ప్రాణహిత నుంచి వరద స్థిరంగా కొనసాగుతున్నది. కన్నెపల్లి వద్ద సుమారు 10-12 వేల క్యూసెక్కుల ప్రవాహం కొనసాగుతున్నది. రెండురోజులుగా కడెం నుంచి వరద భారీగా వస్తున్నది. ఇన్ఎ÷-లో 13వేల క్యూసెక్కులకు పైగా నమోదవుతున్నది. కడెం జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 700 అడుగులు-7.603టీఎంసీలు). ప్రస్తుతం 686.200 అడుగులు 4.524 టీఎంసీల వద్ద ఉన్నది.

కడెం నుంచి ఇవాళ సాయంత్రం తర్వాత దిగువకు నీటిని వదిలే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎల్లంపల్లి జలాశయానికి 3,222 క్యూసెక్కుల ఇన్ఎ÷-లో నమోదైంది. ఇన్ ఫ్లో పెరుగుతుండటంతో కాళేశ్వరం రెండో లింకునకు నీటి లభ్యత మరింత మెరుగవుతుంది. ఇంద్రావతి నుంచి వరద బాగా పెరుగటంతో పేరూరు వద్ద ప్రవాహం 69వేల క్యూసెక్కులకు పెరిగింది. దిగువన ధవళేశ్వరం వద్ద అదే సమయానికి ఇన్ఎ÷-లో 37వేల క్యూసెక్కులకు పైగానే ఉంది. అంటే ఇంద్రావతిలో ప్రవాహం ఇప్పుడిప్పుడే పెరుగుతున్నది.





ధవళేశ్వరం వద్ద గోదావరి ఉధృతంగా ప్రవహిస్తున్న దృశ్యం
నాసిక్ వద్ద గోదావరి పరవళ్లు తొక్కుతున్న దృశ్యం

# చిచ్చు పెడుతోన్న టిక్‌టాక్ వీడియాలు

### మంచి కన్నా చెడు ఎక్కువంటున్న మేధావులు

### నిషేధం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి

హైదరాబాద్,జూలై30 (ఆర్ఎన్ఎ): టిక్‌టాక్ ను నిషేధించాలని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగోతంది. దీనివల్ల మంచికన్నాచెడు ఎక్కువగా జరుగతోంది. ఇటీవల అనేకచోట్ల ఈ వ్యామోహంలో అనేకులు ఉద్యోగాలను పోగొట్టుకున్నారు. తమిళనాడులోని మధురైకు చెందిన ముత్తుకుమార్ అనే న్యాయవాది టిక్‌టాక్‌లో అశ్లీలత పెరగుతోందని, ఆత్మహత్యలకు ఉసిగొల్పుతోందంటూ మద్రాస్ హైకోర్టులో పిల్‌దాఖాలు చేశారు. దీంతో టిక్‌టాక్‌ను నిషేధించాలని కేంద్రానికి కోర్టు సూచించింది. అయితే టిక్ టాక్‌తో దుష్పపరిణామాలే కాకుండా కొన్ని కుటుంబాలు సైతం బాగుపడ్డాయన్న వాదనలు ఉన్నాయి. తమిళనాడుకు చెందిన భార్యభర్తలు హరిష్, జయప్రదల మధ్య తగాదాలతో మూడేళ్ల క్రితం భర్త ఎటోవెళ్లిపోయాడు. టిక్‌టాక్‌లో భర్త వీడియోలు చూసిన పలువురు భార్యకు చెప్పగా పోలీసుల సహాకారంతో దంపతులు ఒక్కటయ్యారు. చదువుకునే యువత.. గృహిణులు.. ఉద్యోగులు.. సెలబ్రెటీలు పగలు ..రాత్రి తేడాలేకుండా గంటకోసారి టిక్‌టాక్ యాప్‌లో కాలక్షేపం చేస్తున్నట్లు ఓ సర్వేలో తేలింది. కాలక్షేపానికి టిక్‌టాక్ వీడియోలు చేసినా.. చూసినా... బాధ్యతులు మరువద్దని పలువురు సూచిస్తున్నారు. ఇటీవల ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల్లో ఉద్యోగులు విధులు మరిచి టిక్‌టాక్‌లు చేస్తున్నారు. వీడియోలు వైరల్ కావడంతో ఉద్యోగాలు సైతం కోల్పోతున్నారు. అయితే ఈ మోజులో మాయా ప్రపంచానికి బానిసలు కావొద్దని పలువురు సూచిస్తున్నారు. టిక్‌టాక్ వినోదం వ్యసనంగా మారొద్దు. ఏదో చేయాలి, దాన్ని అందరూ చూడాలనే లక్ష్యంతో చేస్తూ ప్రమాదాలు కొని తెచ్చుకుని అసుపత్రుల పాలవుతున్నారు. టిక్‌టాక్‌తో రోజుకు రెండు, మూడు గంటల విలువైన సమయాన్ని వృథా చేస్తున్నారు. ఇకపోతే చదువుకుంటున్న యువత టిక్‌టాక్‌కు దూరంగా ఉండటమే మంచిది. విలువైన కాలాన్ని టిక్‌టాక్‌ల పేరిట ఖర్చు చేస్తే, చివరకు జీవితంలో విలువనే లేకుండా మిగిలిపోతారు. నేటి ఆండ్రాయిడ్ యుగంలో 70శాతానికి పైగా ఫోన్లలో టిక్‌టాక్ యాప్‌ను వినియోగిస్తున్నారు. ఏదోఒక సినిమా పాటకు, సన్నివేశానికి వీడియో చేసి యాప్‌లో అప్‌లోడ్ చేసుకున్నారు. ఎక్కువ లైక్‌లు వస్తే.. టిక్‌టాక్‌కు బానిసలవుతున్నారు. కొందరైతే లైక్‌ల కోసం లైఫ్‌నే రిస్క్ చేస్తున్నారు. టిక్‌టాక్ కారణంతో ఎన్నో సంసారాలు విచ్ఛిన్నమయ్యాయి. చాలా మంది ఆత్మహత్యలు చేసుకునే వరకు వెళ్లారు. తాజాగా ప్రజాసేవ చేయాల్సిన ప్రభుత్వ ఉద్యోగులు టిక్‌టాక్ ప్రపంచంలో మునిగి తేలడం వైరల్ అవుతోం ది.రాష్ట్రంలో వరుస ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. చైనాకు చెందిన ఓ కంపెని టిక్‌టాక్ యాప్‌ను ప్రవేశపెట్టింది. ప్రపంచంలోనే అత్యధికంగా డౌన్‌లోడ్ చేసుకున్న యాప్‌ల్లో టిక్‌టాక్ నాగులోది. తెలుగు రాష్ట్రాల్లో 3కోట్ల మంది టిక్‌టాక్ వినియోగిస్తున్నారు. టిక్‌టాక్ ద్వారా మనల్ని మనం సరికొత్తగా పరిచయం చేసుకోవచ్చు. సినిమాలోని ఓ పాటకు హీరో, హీరోయిన్లుగా మనమే డ్యాన్స్ చేయవచ్చు. సినిమాలోని డైలాగులకు తగ్గట్టుగా నటించొచ్చు. ఇలాంటి సన్నివేశాలను ఆండ్రాయిడ్ ఫోన్ ద్వారా రికార్డు చేసి, సెల్‌లో డౌన్‌లోడ్ చేసుకున్న టిక్‌టాక్ యాప్‌లో అప్‌లోడ్ చేస్తే సరిపోతుంది. దీంతో చూసినవారు లైక్‌లు, సందేశాలు, షేర్‌చేయడం చేస్తుంటారు. దీంతో ఆ వీడియో తీసినవారు సంతోషంతో మరిన్ని కామెంట్లు, లైక్‌లకోసం వరుసవీడియోలు తీయడం పరిపాటిగా మారింది. కొందరైతే నటీ,నటులకు తామేమీ తక్కువకాదంటు మేకప్‌లతో సింగారాలు, కొత్త బట్టలు వేసుకుని తమనుతాము ప్రజెంట్ చేసుకోవడానికి ప్రయత్నిసుంటారు. ఇంకొందరు రాజకీయనాయకుల వాయిస్‌తో, వారి సన్నివేశాలను చిత్రీకరించి రెండు కలిపి టిక్ టాక్‌లో పెడుతున్నారు. చివరకు భర్తతో కలిసి భార్య, భార్యతో కలిసి భర్త, అమ్మా,నాన్న.. పిల్లలు... బంధువులతో టిక్‌టాక్‌లు చేస్తున్నారు. ఈ మోజులో అనేకానేక ఘటనలు చోటు చేసుకుంటున్న తరుణంలో నిసేధం విధించాలన్న డిమాండ్ పెరుగుతోంది

# ఉన్నావో ఘటనపై దద్దరిల్లిన లోక్‌సభ

**– అమిత్‌షా సమాధానం చెప్పాలని ప్రతిపక్షాల డిమాండ్**
**– కేసుకు రాజకీయ రంగు పులమడం సరికాదు**
**– సీబీఐ ఎంక్వైరీ జరుగుతుంది**
**– పార్లమెంట్ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లోద జోషి**

న్యూఢిల్లీ, జులై30(ఆంఎన్ఎ) : గత ఆదివారం ఉన్నావో రేప్ కేసు బాధితురాలు ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురైన విషయం విధితమే. కాగా రాయబరేలీ జైల్లో ఉన్న తన అంకుల్ మహేష్ సింగ్ ను కలిసేందుకు లాయర్ మహేంద్ర సింగ్,తన ఇద్దరు మహిళ బంధువులతో కలిసి యువతి కారులో వెళ్తున్న సమయంలోవెనుక నుంచి వచ్చిన నంబర్ ప్లేట్ కి నలుపురంగు వేసి ఉన్న ఓ ట్రక్కు కారుని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో యువతి ఆంటీలిద్దరూ అక్కడికక్కడే మృతిచెందగా తీవ్రంగా గాయపడిన లాయర్, యువతిని లక్నోలోని హాస్పిటల్ కు తరలించారు. ప్రస్తుతం యువతి పరిస్థితి విషమంగా ఉంది. ఇదిలా ఉంటే వీరిపై హత్యాయత్నం జరిగిందని, ప్రభుత్వం ప్రతిష్ఠ భద్రత కల్పించకపోవటం వల్లే ఇలాంటి ఘటన చోటుచేసుకుందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కాగా ఈ విషయమై మంగళవారం లోక్ సభ కూడా దద్దరిల్లింది. ఈ కేసుకు రాజకీయ రంగు పులమరాదని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లోద్ జోషి తెలిపారు. సీబీఐ ఎంక్వైరీ జరుగుతుందనాన్నరు. ఎఫ్ఐఆర్ నమోదైనట్లు తెలిపారు. పక్షపాతం లేకుండా ప్రభుత్వం ఈ కేసుని విచారిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే కుల్దీప్ సెంగార్ ను యూపీలోని జైల్లో కాకుండా వేరే జైలుకి తరలించాలని రాజ్యసభలో ఎస్పీ ఎంపీ రామ్ గోపాల్ యాదవ్ అన్నారు. యాక్సిడెంట్ లో మరణించిన కుటుంబాలకు 50లక్షల నష్టపరిహారం చెల్లించాలన్నారు. లోక్ సభలో అమిత్ షా ఈ యాక్సిడెంట్ పై సమాధానం చెప్పాలని కాంగ్రెస్ లీడర్ అధిర్ రంజన్ చౌదరి డిమాండ్ చేశారు. ఉన్నావో ఘటన చూసి దేశ ప్రజలు సిగ్గుపడుతున్నారన్నారు. మరోవైపు ఉన్నావో రేపు బాధితు రాలి యాక్సిడెంట్ ను ఖండిస్తూ తృణముల్ కాంగ్రెస్,ఎస్పీ ఎంపీ లు డిమాండ్ చేశారు. ఉన్నావో బాధితురాలికి యాక్సిడెంట్ దురదృష్టకరమని, ఖండించదగినదని ఎస్పీ చీఫ్ అఖిలేఖ్ యాదవ్ అన్నారు. దేశ మహిళల ను ఈ ఘటన షాక్ కు గురి చేసిందన్నారు. బీజేపీ నాయకుల ఆదేశాలతోనే బాధితురాలి తండ్రిని లాకప్ లో పోలీసులు, ఎమ్మెల్యే కుల్దీప్ తమ్ముడు కొట్టి చంపారన్నారు. సీఎం యోగి ఇంటి ముందు బాధిత యువత ఆత్మహత్యకు ప్రయత్నించే వరకు ఎఫ్ ఐఆర్ నమోదు చేయలేదని,ప్రభుత్వాన్ని,బీజేపీ ఎమ్మెల్యేను ప్రజలు ప్రశ్నించకుండా ఎలా ఉంటార్ననారు.

## మహబూబాబాద్

# ధ్యానంతో ఏకాగ్రత.. సురక్షిత ప్రయాణం

### –బ్రహ్మకుమారి రాకేషాకుమారి

మహబూబాబాద్, జులై 30 (నేటినిజం ప్రతినిధి) రోడ్డు ప్రమాదాల బారినపడకుండా ఉండాలంటే డ్రైవర్లకు ధ్యానం, ఏకాగ్రత అవసరమని బ్రహ్మకుమారి రాకేషాకుమారి అన్నారు. సోమవారం శివనగర్‌లోని ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం విశ్వశాంతి భవనంలో ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లకు ఆధ్యాత్మిక జీవన నైపుణ్యాల ద్వారా భద్రత అనే అంశంపై ఏర్పాటు చేసిన సదస్సులో ముఖ్యఅతిథిగా ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ శ్రీధర్ పాల్గొన్నారు. ఆయన జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రయాణానికి ముందు, ప్రయాణంలో, ప్రయాణం చేసిన తర్వాత తప్పకుండా పరమాత్ముని స్మృతితో పాటు ధన్యవాదాలు తెలపాలన్నారు. రాజయోగ మెడిటేషన్ గురించి వివరించారు. కార్యక్రమంలో వరంగల్ సబ్ జోనల్ డైరెక్టర్ రాజయోగిని సవిత, బీకే గిరీష్, బ్రహ్మకుమారీలు శ్రీలత, మూర్తి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## 17 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం స్వాధీనం

మహబూబాబాద్, జులై 30 (నేటినిజం ప్రతినిధి) 17 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం తరలిస్తూ, అక్రమాలకు పాల్పడుతున్న ఆరుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసి, నలుగురిని అరెస్టు చేసినట్లు సోమవారం ఎస్సై పెండ్యాల దేవేందర్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మహబూబాబాద్‌కు చెందిన విజయ్‌కుమార్, శ్రీనివాస్, వీరన్న, సురేశ్, కురవి మండలం బంచరాయితండాకు చెందిన కిషన్, మండలంలోని కాచికల్లుకు చెందిన చింత ప్రవీణ్ ఆరుగురు వ్యక్తులు అక్రమంగా పీడీఎస్ బియ్యం సేకరించి, ఇతర ప్రాంతాలకు తరలించి వ్యాపారం చేస్తున్నారు. అందులో భాగంగా విజయ్‌కుమార్, శ్రీనివాస్, వీరన్న, కిషన్ ట్రాలీలో పీడీఎస్ బియ్యం తరలిస్తూ మండలంలోని మిట్యాతండా వద్ద పోలీసులకు పట్టుబడ్డారు. ట్రాలీ, బియ్యాన్ని స్వాధీనం చేసుకొని నలుగురిని అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు. సురేశ్, ప్రవీణ్‌లు పరారీలో ఉన్నారని ఆయన వివరించారు.

క్రీడలు...

# అమ్మాయిలతో చాటింగ్.. పాక్ క్రికెటర్ పశ్చాత్తాపం

హైదరాబాద్: పలువురు అమ్మాయిలతో సంబంధం పెట్టుకున్నట్లు పాకిస్థాన్ యువ ఓపెనర్ ఇమాముల్ హక్‌పై ఇటీవల ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. ఇమాముల్ తమను మోసం చేశాడంటూ ఆన్‌లైన్‌లో కొందరు అమ్మాయిలు తమ ట్విట్టర్ అకౌంట్‌లో చాటింగ్ స్క్రీన్‌షాట్లను పోస్టు చేశారు. వాట్సాప్, ఇన్‌స్టా చాటింగ్‌పై పాక్ క్రికెటర్ సమాధానం ఇచ్చాడు. ఆన్‌లైన్‌లో జరిపిన అసభ్య చాటింగ్‌పై క్షమాపణలు చెబుతున్నట్లు ఇమాముల్ హక్ అంగీకరించాడు. దానికి ఆ ప్లేయర్ పశ్చాతాప పడుతున్నాడని పాక్ క్రికెట్ బోర్డు మేనేజింగ్ డైరక్టర్ వసీంఖాన్ తెలిపారు. నిజానికి ఇది ఇమాముల్ వ్యక్తిగత విషయమే అయినా.. దేశం తరపున ఆడుతున్న ప్లేయర్ ప్రవర్తన ఇలా ఉండకూడదని అతనికి హెచ్చరికలు జారీ చేసినట్లు పీసీబీ చెప్పింది.



# పాండ్యాతో లింక్ పెట్టొద్దంటున్న ఊర్వశి





హార్దిక్ పాండ్యా హేట్ స్టోరీ 4 నటి ఊర్వశి రౌతెలా ,బాలీవుడ్ భామ పరిణితి చోప్రా, నటి ఎల్లీ అవ్రమ్‌తో రిలేషన్‌లో ఉన్నట్టు అప్పట్లో వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ వార్తలని సదరు నటీమణులు అప్పట్లో ఖండించారు. అయినప్పటికి ఊర్వశితో హార్దిక్ పాండ్యా ప్రేమాయణం నడుస్తుందని కొన్ని పత్రికలు వార్తలు ప్రచురిస్తున్నాయి. దీనిపై ఊర్వశి మండిపడింది. దయ చేసి మీడియా ఛానల్స్ చెత్త వార్తలని ప్రచురించొద్దు. ఇలాంటి వార్తల వలన కుటుంబంలో గొడవలు అవుతాయి. రేపటి రోజు ఏదైన జరిగితే నా కుటుంబానికి నేను జవాబు చెప్పుకోలేను అని పేర్కొంది.

'గ్రేట్ గ్రాండ్ మస్తీ' , భాగ్ జానీ, హేట్ స్టోరీ వంటి చిత్రాలలోను నటించి పాపులర్ అయింది ఊర్వశీ . ఇటీవల అండమాన్ నికోబార్ ఐలాండ్ ప్రభుత్వం ఈ అమ్మడికి ప్రత్యేక గౌరవాన్ని అందించింది. ఐలాండ్‌లోని ఓ పుష్పానికి ఊర్వశీ రౌతెలా పేరు పెట్టింది. ఊర్వశీ ఫ్లవర్స్ అంటూ వాటిని పిలుస్తారంటూ ప్రకటించింది. అయితే పారిశ్రామికవేత్త గౌతం సింఘానియా పార్టీలో హార్దిక్ పాండ్యా, ఊర్వశి కలుసుకున్నారు. అప్పటినుంచీ వీరి రిలేషన్ మొదలుకావడంతో ఎల్లీ అవ్రామ్, పాండ్యా నుంచి దూరంగా ఉందంటూ ఊహాగానాలు వచ్చాయి. ఆ తర్వాత హార్దిక్–ఊర్వశీ ఫోటోలు వైరల్ కావడంతో వీరిద్దరి మధ్య రిలేషన్ ఉందనే అభిప్రాయానికి వచ్చారు నెటిజన్స్.

### పాక్ చెరలో ఉన్న..

# జాలర్లను విడిపించండి

### – విదేశాంగ మంత్రిని కలిసిన వైసీపీ ఎంపీలు

న్యూఢిల్లీ, జులై30(ఆర్ఎన్ఎ) : పాకిస్థాన్ చెరలో ఉన్న ఉత్తరాంధ్ర జాలర్లను విడిపించేలా తగిన చర్యలు తీసుకోవాలని వైసీపీ ఎంపీలు కేంద్ర విదేశాంగ మంత్రిని కలిసి విన్నవించారు. మంగళవారం కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జయశంకర్‌ను కలిశారు. దాయాది పాకిస్తాన్ చెరలో ఉన్న ఉత్తరాంధ్ర జాలర్లను విడిపించాలని ఆయనను కోరారు. జాలర్లతో వారి కుటుంబసభ్యులు మాట్లాడేందుకు దౌత్య అనుమతి ఇప్పించాలని కేంద్రమంత్రిని ఎంపీలు విజ్ఞప్తి చేశారు. ఉపాధి కోసం శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల నుంచి గుజరాత్ వెళ్లిన 21 మంది మత్స్యకారులు అరేబియా సముద్రంలో పాకిస్థాన్ గస్తీ దళాలకు చిక్కిన విషయం తెలిసిందే. శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల నుంచి కొంతమంది జాలర్లు గుజరాత్‌లోని వారావల్ ప్రాంతానికి బతుకుదెరువు కోసం వెళ్లారు. అక్కడి నుంచి మత్స్యకారులు చేపల వేటకోసమని నాలుగు మెక్‌నైజ్డ్ బోట్లలో పయనమై అరేబియా సముద్రంలోకి వెళ్లారు. అందులో మూడు బోట్లు చేపల్ని వేటాడుతూ పొరపాటున భారత సరిహద్దులు దాటి పాక్ జలాల్లోకి ప్రవేశించాయి. దీన్ని గుర్తించిన పాక్ కోస్టుగార్డులు వెంటనే ఆయా బోట్లలోని జాలర్లను అదుపులోకి తీసుకున్నారు. ఇప్పటికే వైసీపీ ఎంపీలు ఈ అంశాన్ని పలుసార్లు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఎంపీ విజ్ఞప్తికి స్పందించిన కేంద్ర మంత్రి.. తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# కృష్ణానదికి పెరుగుతున్న వరద

### జూరాలకు చేరిన కృష్ణమ్మ



రాయచూర్–హైదరాబాద్ మధ్యలో బ్రిడ్జి ద్వారానీరు విడుదల కావడంతో జూరాలకు కృష్ణమ్మ పరుగులు

గద్వాల జోగులాంబ,జూలై30(ఆర్ఎన్ఎ): జూరాల జలాశయానికి కృష్ణా జలాలు చేరుకున్నాయి. కర్ణాటకలోని నారాయణపూర్ నుంచి దిగువకు నీరు విడుదల కానున్నాయి. నారాయణపేట జిల్లాలో వరద ప్రారంభమై రాత్రికి కృష్ణా జలాలు జూరాలకు చేరుకున్నాయి. పొరుగు రాష్ట్రాల్లో వర్షాలతో కృష్ణా, గోదావరి పరివాహిక ప్రాంతాలకు వరద పెరిగింది. జూరాల ప్రాజెక్టులో పూర్తిస్థాయి నీటి నిలువ 9.657 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 2.512 టీఎంసీలుగా ఉంది. జూరాల ప్రాజెక్టు ఇన్‌ఫ్లో 35 వేల క్యూసెక్కులుగా ఉంది. జూరాలకు వరద దృశ్య కృష్ణానదిలోకి ఎవరూ వెళ్లకూడదని కలెక్టర్ స్థానిక ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కృష్ణానదికి లక్ష క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నందున నదీతీర ప్రాంత గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ వెంకట్‌రావు అన్నారు. కృష్ణానది వరద ఉధృతిని పరిశీలించా రు. కృష్ణానదికి శాస్త్రోక్తంగా కలెక్టర్, ఆర్డీవో పూజ లు నిర్వహించారు. సాయంత్రం మక్తల్ తహశీల్దార్ కార్యాలయం వద్ద మక్తల్, మాగనూరు, కృష్ణ, మండలాల నదీతీర వీఆర్వోలు, ఏఈవోల సమావే శంలో మాట్లాడారు. చేపలు పట్టేవారు, రైతులు, సెల్ఫీలు దిగే యువతను, ఈత కోసం వెళ్లేవారిని నది వైపు వెళ్లకుండా కట్టుదిట్టం చేయాలన్నారు. ఆర్డీవో శ్రీనివాసుల ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

నారాయపేట, జూలై 30 (ఆర్ఎన్ఎ): జిల్లాలోని గరిడేపల్లి మండలం గడ్డిపల్లి శివారులో రోడ్డు ప్రమాదం జరిగింది. ద్విచక్రవాహనాన్ని గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో జరిగిన ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. స్థానికుల సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతుల వివరాలు తెలియాల్సి ఉంది.

## చెరువులు, కుంటలకు జలకళ

నిజామాబాద్,జూలై30 (ఆర్ఎన్ఎ): నిజామాబాద్ జిల్లాలోని బోధన్, ఆర్మూర్, బాల్కొండ, నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్ డివిజన్లలో వర్షం కురిసింది. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు దిగువ ప్రాంతాల్లో వర్షం కురవడంతో ప్రాజెక్టులోకి స్వల్పంగా వరద వస్తున్నది. మహారాష్ట్రలో కురుస్తున్న వర్షాలకు గోదావరిలోకి వరద వస్తున్నది. కామారెడ్డి, వికారాబాద్, యాదాద్రి భువనగిరి, సంగారెడ్డి జిల్లాల్లో ఓ మోస్తరు, వర్షం కురిసింది. నిర్మల్ జిల్లాలో నాలుగు రోజులుగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. గోదావరి, స్వర్ణ, కడెంల పై ఉన్న ప్రాజెక్టులు, రిజర్వాయర్లలోకి ఎగువ ప్రాంతాల నుంచి వరద నీరు వచ్చి చేరుతున్నది. గడ్డన్నవాగు, సదర్మాట్‌లకు కూడా వరద వస్తున్నది.

## అక్బరుద్దీన్‌కు క్లీన్ చిట్ ఎలా ఇస్తారు?: బిజెపి

హైదరాబాద్,జూలై30 (ఆంఎన్ఎ): ఓవైసీ సోదరులకు కేసీఆర్ పెద్దన్నగా వ్యవహరిస్తున్నారని బీజేపీ నేత కృష్ణసాగరరావు పేర్కొన్నారు. అక్బరుద్దీన్‌కు కరీంనగర్ సీపీ కమలాసన్ రెడ్డి క్లీన్‌చిట్ ఇవ్వడం ఆశ్చర్యకరమన్నారు. రాజకీయపరమైన ప్రెస్‌మీట్‌లకు సీపీ ఎందుకు రియాక్ట్ అవుతున్నారని ప్రశ్నించారు. పోలీసులు తీర్పు చెప్పకూడదని అందుకు కోర్టులున్నాయన్నారు. అక్బరుద్దీన్ విద్వేషాలు రెచ్చగొట్టడంలో దిట్ట అని పేర్కొన్నారు.

# బ్రహ్మపుత్ర వరదలకు అడ్డుకట్ట వేయలేమా?

### ఏటేటా నష్టాలను భరించాల్సిందేనా

### విపత్తు నివారణ చర్యలపై చర్యలకు పూనుకోవాలి

న్యూఢిల్లీ,జూలై30(ఆర్ఎన్ఎ): ఏటా ఉధృతంగా ప్రవశించే బ్రహ్మపుత్ర నీటిని సద్వినియోగం చేసుకోవడం తో పాటు వరదలకుఅడ్డుకట్ట వేయాలన్న ఆలోచనలకు కార్యరూపం దక్కడం లేదు. ఏటా వస్తున్న విపత్తుల కారణంగా ఈశాన్య రాష్ట్రాలు వరదగుప్పిట్లో చిక్కుకుంటున్నాయి. టిబెట్ ప్రాంతంలోని కైలాస శిఖరాల్లో పుట్టి ప్రపంచంలోనే అతి ఎత్తయిన ప్రాంతంలో ప్రవహించాక అస్సాంలోనే అది మైదాన ప్రాంతంలోకి అడుగుపెడుతుంది. పెను వేగంతో ప్రవహించే నదులన్నీ ఒండ్రుమట్టినీ, బురదనూ వెంటేసుకురావడం సర్వసాధారణం. కానీ బ్రహ్మపుత్ర మోసుకొచ్చే బురద నీరు, ఒండ్రుమట్టి పరిమాణం అసాధారణమైనది. అదంతా ఎక్కడిక్కడ మేట వేయడం వల్ల క్రమేపీ పూడిక పెరిగిపోయి ఆ నదికి, దాని కాల్వలకూ ఉండే గట్లు తెగిపడతాయి. ఆ ప్రాంతంలో తరచు వచ్చే భూకంపాల వల్ల కొండ చరియలు విరిగిపడి నదీ ప్రవాహానికి అడ్డంకులేర్పడతాయి. ఈ నదికి అడ్డుకట్ట వేయకపోవడం వల్ల కజిరంగా జాతీయ పార్క్‌లో వన్యప్రాణులు ఏటా మృత్యువాత పడుతున్నాయి. ఇలాంటి ఉపద్రవాలను పసిగట్టి చర్యలు తసీఉకోవడం ద్వారా వృధానీటిని అరికట్టి జలసమస్యలకు పరిష్కారం ఆలోచించాలి. ఇకపోతే ఈశాన్య ప్రాంతంలో ఏం జరిగినా ఎవరికీ పట్టదని మొదటినుంచీ విమర్శలున్నాయి. ఇప్పుడు అస్సాంను ముంచెత్తిన వరదల సందర్భంలోనూ అది బాహాటంగా బయటపడుతోంది. స్వాతంత్యానికి పూర్వం బ్రహ్మపుత్రలో నౌకల రాకపోకలు సాగేవంటారు. కానీ ఇప్పుడున్న పరిస్థితి దానికి భిన్నం. బ్రహ్మపుత్ర వల్ల భూమి కోతకు గురై 1954 తర్వాత 3,800 చదరపు కిలోమీటర్ల వ్యవసాయ క్షేత్రం నాశనమైందని నాలుగేళ్లక్రితం అస్సాం ప్రభుత్వం విడుదల చేసిన నివేదిక తెలిపింది. కరకట్టల నిర్మాణంతో ఈ వరదలను ఎంతో కొంత నివారించాలని, నష్టాన్ని పరిమితం చేయాలని అడపాదడపా ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయి. అయితే అది శాశ్వత పరిష్కారం కాదు. ఆ కరకట్టల పరిస్థితి ఎలా ఉందో, ఎక్కడెక్కడ గండ్లు పడే ప్రమాదం ఉందో సకాలంలో గుర్తించి సరిచేస్తేనే అవి నిలబడతాయి. గతంలో నిర్మించిన చాలా కరకట్టల స్థితిగతుల్ని సరిగా పట్టించుకోక పోవడం వల్లనే ఇంత నష్టం వాటిల్లిందని నిపుణులు చెబుతున్నారు. నదిపై ఆనకట్టలు నిర్మిస్తే రిజర్వాయర్లలో తగినంత నీరు నిల్వ చేయొచ్చునని మూడు దశాబ్దాలక్రితం కేంద్ర జల వనరుల శాఖ ఆధ్వర్యంలోని బ్రహ్మపుత్ర బోర్డు భావించింది. బహుళార్థ సాధక ప్రాజెక్టుగా రూపకల్పన చేస్తే అటు జలవిద్యుత్ ఉత్పత్తికి సైతం దోహదపడుతుందని అంచనా వేసింది. ఆ ప్రాజెక్టు పనులు మొదలైన కొన్నాళ్లకే అరుణాచల్ ప్రదేశ్ అభ్యంతరాలు లేవనెత్తడంతో విరమించుకుంది. తమ రాష్ట్రంలోని ప్రధాన పట్టణాలతో సహా విస్తారమైన ప్రాంతం దీనివల్ల ముంపునకు గురవుతుందని అరుణాచల్ వాదించింది. ప్రాజెక్టుల నిర్మాణం సరికాదనే పర్యావరణవేత్తల అభ్యంతరాల సంగతలా ఉంచి బ్రహ్మపుత్ర వంటి అతి పెద్ద నది భారీమొత్తంలో తీసుకొచ్చే ఒండ్రుమట్టి, బురదనీరు ఆ ప్రాజెక్టును దీర్ఘకాలం మన్నికగా ఉండనీయడం కూడా కష్టం. అందుకే సమస్య మూలం ఎక్కడుందో గమనించాలి. బ్రహ్మపుత్ర వరదల్ని అరికట్టడానికి మనం ఒక్కరం వ్యూహాలు పన్నడం వల్ల ప్రయోజనం లేదు. మనతోపాటు చైనా, భూటాన్, బంగ్లాదేశ్‌వంటి నదీ పరివాహ ప్రాంత దేశాలన్నీ సమష్టిగా ఆలోచించి, పరస్పర సహకరించుకుంటేనే వరదల్ని ఏదో మేరకు అరికట్టడం సాధ్యమవుతుంది. ఈలోగా తీసుకునే చర్యలన్నీ తాత్కాలిక ఉప శమనం ఇస్తాయే తప్ప శాశ్వత పరిష్కారానికి తోడ్పడవు. అడవులు విచ్చలవిడిగా నరకడం, కొండలు పిండి చేయడం, చిత్తడి నేలలు పూడ్చడం వంటి చర్యల వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతిని భారీ వర్షాలు, వరదలు ముంచెత్తు తున్నాయని అంటున్నారు. పర్యావరణానికి హాని కలిగిస్తున్న ఈ ప్రమాదకర పోకడల్ని అరికట్టే ప్రయత్నాలుండటం లేదు. బ్రహ్మపుత్ర నదిలో పూడిక తీసే పనులు భారీయెత్తున కొనసాగించి, దాన్నంతటినీ నదికి ఇరువైపులా గట్ల నిర్మాణానికి వినియోగిస్తామని అస్సాం ముఖ్యమంత్రి సర్బానంద్ సోనోవాల్ రెండేళ్లక్రితం చెప్పారు. అయితే దీనివల్ల ప్రయోజం చేకూరకపోగా భారీ వ్యయమవుతుందని నిపుణులు హెచ్చరించారు. ఏటా కోట్లాది రూపాయలు అందుకోసం వెచ్చించినా బ్రహ్మపుత్రలో పూడిక పెరగడాన్ని నిలువరించడం అసాధ్యమని చెబుతున్నారు. మన వంతుగా చేయాల్సిందల్లా పర్యావరణ విధ్వంసాన్ని అరికట్టడం. అది చేయనంతకాలమూ ఈ వరదల బెడద తప్పదు. దేశంలో చాలా ప్రాంతాలు కరువుతో అల్లాడుతుంటే ఈశాన్య భారతంలోని అస్సాం వరదనీటిలో తేలియాడుతోంది. 33 జిల్లాలకు చెందిన లక్షలాదిమంది ప్రజలు వారంరోజులుగా ఇళ్లూ వాకిళ్లూ వదిలి పునరావాస కేంద్రాల్లో తలదాచుకుంటున్నారు. 50మంది పౌరులు మరణించారు. వందలాది పశువులు, వన్యప్రాణులు వరద తాకిడికి చనిపోయాయి. భారీయెత్తున పంటలు, జనావాసాలు నాశనమయ్యాయి. వరదలు తెచ్చిన అంటువ్యాధుల బారినపడి తల్లడిల్లుతున్నారు. కొన్నిచోట్ల ప్రజలు ఇళ్లు వదిలి రావడానికి భయపడు తున్నారు. ప్రపంచంలోని అయిదు పెద్ద నదుల్లో ఒకటిగా గుర్తింపు పొంది చైనా, భారత్, బంగ్లాదేశ్, భూటాన్ దేశాల మీదుగా ప్రవహించే బ్రహ్మపుత్ర సాధారణ సమయాల్లో ప్రశాంతంగా ఉన్నట్టు కనిపిస్తుంది. కానీ వర్షాకాలం వచ్చేసరికి దాని ఉగ్రరూపం బయటపడుతుంది.

# సహకార ఎన్నికలకు మరోమారు వాయిదా తప్పదా?

### ప్రస్తుత పరిస్థితుల్లో ఎన్నికలకు చాన్స్ లేనట్లే

### ఈ నెలాఖరుతో ముగియనున్న గడువు

హైదరాబాద్,జూలై30 (ఆర్ఎన్ఎ): ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఎన్నికలు మరోమారు వాయిదా పడనున్నాయి. ఇప్పటికే ఎన్నికలను ప్రభుత్వం మూడు సార్లు వాయిదా వేసింది. ఈ నెలాఖరుతో గడువు ముగియనుండగా ప్రభుత్వం నుంచి ఇప్పటి వరకు ఎన్నికల నిర్వహణపై ఎలాంటి ప్రకటన రాలేదు. ఫిబ్రవరిలో గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సహకార సంఘాల ఎన్నికల నిర్వహణకు బ్రేక్ పడింది. 2013జూన్ 30వ తేదీన సహకార సంఘాలకు ఎన్నికలు జరిగాయి. మూడుసార్లు పాలకవర్గాల పదవీకాలం పొడిగించడం జరిగింది. ఈసారి కూడా పదవీ కాలం పొడిగించనున్నారు. గత సంవత్సరం చివరిలో ఎన్నికలు నిర్వహిస్తామని షెడ్యూల్ విడుదల కావడంతో ఓటర్ జాబితా సిద్ధం చేసి పంపారు. తిరిగి ఎన్నికలు నిర్వహించాలంటే సంవత్సరం ముందు నుంచే ఓటర్ జాబితాను రూపొందించాల్సి ఉంటుంది. మరోవైపు పాలకమండళ్ల పదవీ కాలం పొడిగింపు కోసం ప్రతిపాదనలు పంపాలని జిల్లా సహకార అధికారులకు ప్రభుత్వం నుంచి ఆదేశాలు అందాయి. ఈ మేరకు ఆయా సంఘాలకు సంబంధించి ప్రతిపాదనలు తయారు చేయడంలో ఇప్పటికే అధికారులు బిజీగా ఉన్నారు. ఈనేపథ్యంలో ఎన్నికలను మరో ఆరు నెలలు పొడిగించే అవకాశాలు కనిపి స్తున్నాయి. ప్రస్తుతం కొనసాగుతున్న పాలకవర్గాల పదవీకాలాన్ని మరో ఆరు నెలలపాటు పొడిగిం చే అవకాశం ఉంది. ప్రస్తుతం ఉన్న పాలకమండళ్లను పర్సన్ ఇన్‌చార్జ్‌లుగా నియమించనున్నట్లు సమాచారం. ఇప్పటికే మూడుసార్లు ఎన్నికల నిర్వహణకు గడువు పొడిగించారు. సహకార సంఘాల సభ్యుల ఓటరు జాబితాను సైతం రూపొందించారు. వాటిపై అభ్యంతరాలను కూడా అధికారులు స్వీకరించారు. వరుసగా శాసనసభ, గ్రామ పంచాయతీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, లోక్‌సభ ఎన్నికలు జరిగాయి. త్వరలోనే మున్సిపల్ ఎన్నికలు జరగనుండటంతో సహకార సంఘాల పదవీకాలాన్ని పొడిగిస్తున్నట్లు తెలుస్తోంది. సహకార సంఘాలకు 2018డిసెంబర్‌లోనే రాష్ట్ర సహకార కమిషనర్ నుంచి ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. దీంతో వెంటనే సభ్యత్వ నమోదు, ఓటరు జాబితా సవరణ ప్రక్రియ పూర్తి చేశారు. ఎన్నికల సంస్కరణలో భాగంగా పాత జాబితాను మార్పు చేశారు. రూ.10చెల్లించి సభ్యత్వం పొంది సహకార ఎన్నికల్లో ఓటు హక్కు పొందేవారు. ప్రస్తుతం అది రూ.300 చెల్లించి సభ్యత్వం తీసుకునే వారికి ఓటు హక్కు ఇవ్వనున్నారు. అలాగే సభ్యుల ఫొటో, గుర్తింపు కార్డు వివరాలను ఓటర్ జాబితాలో పొందుపర్చారు. ఇక సభ్యత్వం తీసుకునే ఏడాది తర్వాతే ఆసభ్యుడికి ఓటు హక్కు అవకాశం లభిస్తుంది. అయితే ఓటర్ల జాబితా ఫొటోలతో సహా రాష్ట్ర సహకార రిజిస్ట్రార్ కార్యాలయం ఆమోదం తెలపాల్సి ఉంటుంది.

సినిమా..

# శంకర్ దర్శకత్వంలో విక్రమ్, విజయ్

స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో ఆ ఇద్దరు స్టార్స్ నటించబోతున్నారా? ఈ ప్రశ్నకు అవుననే సమాధానమే వస్తోంది. భారీ చిత్రాలకు చిరునామా శంకర్. తొలి చిత్రం జెంటిల్‌మెన్ నుంచి ఇటీవల విడుదలైన 2.ఓ చిత్రం వరకూ ఆయన ఎంచుకున్న కథా నేపథ్యాలు భిన్నమైనవే. అంతే కాదు అవన్నీ భారీ చిత్రాలే. రజనీకాంత్ నటించిన 2.ఓ ఇండియన్ స్క్రీన్‌పై ఓ అద్భుతం. అలాంటి చిత్రాన్ని మరో ఇండియన్ దర్శకుడు చేసే సాహసం చేయగరలని చెప్పడం కష్టమే. కాగా ప్రస్తుతం శంకర్ సోషల్ కాస్‌తో కూడిన ఇండియన్ 2 చిత్రాన్ని చెక్కడానికి సిద్ధం అవుతున్న విషయం తెలిసిందే. విశ్వనటుడు కమలహాసన్

అవినీతిపై పంజా విసరడానికి రెడీ అవుతున్న చిత్రం ఇండియన్ 2. అన్నీ సరిగా ఉంటే ఈ పాటికి ఇండియన్ 2 చిత్రం తెరపైకే వచ్చి ఉండేదని చెప్పవచ్చు. అయితే కమలహాసన్ రాజకీయాల్లోకి రావడం, నిర్మాణ సంస్థ మారడం వంటి కారణాల వల్ల చిత్ర షూటింగ్ ఆలస్యంగా ప్రారంభం అవుతోంది. వచ్చే నెలలో ఇండియన్ 2 చిత్ర షూటింగ్ సెట్‌పైకి వెళ్లనుంది. నటి కాజల్‌అగర్వాల్, ప్రియాభవానీశంకర్, ఐశ్వర్యారాజేశ్ తదితర నలుగురు హీరోయిన్లు ఇందులో నటించబోతున్నట్లు సమాచారం. లైకా సంస్థ ఈ భారీ చిత్రాన్ని నిర్మిస్తోంది. కాగా ఈ చిత్రం తరువాత శంకర్ తెరకెక్కించనున్న రెండు చిత్రాలకు హీరోలు రెడీ అయ్యారన్నది తాజా సమాచారం. అందులో ఒకరు దళపతి విజయ్. ఇంతకు ముందు శంకర్, విజయ్ కాంబినేషన్‌లో నన్బన్ అనే చిత్రం తెరకెక్కిన్న విషయం తెలిసిందే. ఇది హింది చిత్రం 3 ఇడియట్స్‌కు రీమేక్. శంకర్ సినీ జీవితంలో దర్శకత్వం వహించిన తోలి రీమేక్ చిత్రం ఇదే. కాగా నన్బన్ చిత్రం ఆశించిన విజయాన్ని అందుకోలేదన్నది వాస్తవం. కాగా మరోసారి శంకర్, విజయ్ కాంబినేషన్‌లో చిత్రం రూపొందనుంది. ఇండియన్ 2 చిత్రం తరువాత ప్రారంభం అయ్యే చిత్రం ఇదే అవుతుంది. ఆ తరువాత విక్రమ్ హీరోగా శంకర్ చిత్రం చేయనున్నారు. వీరిదీ హిట్ కాంబినేషన్‌నే. అన్నియన్, ఐ చిత్రాలను విక్రమ్‌తో చేసిన శంకర్ మరోసారి ఆయన హీరోగా చిత్రం చేయనున్నారు. ఇంత కరెక్ట్‌గా చెప్పడానికి కారణం నటుడు విక్రమ్‌నే. ఆయనే ఇటీవల ఈ విషయాన్ని ఒక మీడియాకిచ్చిన భేటీలో వెల్లడించారు.

శంకర్ దర్శకత్వంతో విజయ్, తానూ నటించబోతున్నామని చెప్పారు. అయితే ముందు విజయ్ హీరోగా శంకర్ చిత్రం చేయనున్నారని, మరో రెండేళ్ల తరువాత తాను నటించే చిత్రం ఉంటుందని విక్రమ్ చెప్పారు. దీంతో ఇండియన్ 2 చిత్రం తరువాత శంకర్‌కు ఇద్దరు స్టార్ హీరోలు రెడీగా ఉన్నారన్నమాట. అయితే ఈ రెండు చిత్రాలకు సంబంధించిన వివరాలు తెలియాలంటే మరి కొద్ది కాలం ఆగాల్సిందే. కాగా ప్రస్తుతం నటుడు విజయ్ అట్లీ దర్శకత్వంలో బిగిల్ చిత్రంలో నటిస్తున్న విషయం తెలిసిందే. తరువాత లోకేశ్ కనకరాజ్ దర్శకత్వంలో నటించనున్నారు. ఆ తరువాత శంకర్‌తో చిత్రం ఉండే అవకాశం ఉంది. ఇకపోతే నటుడు విక్రమ్ ఇమైకా నొడిగళ్ చిత్రం ఫేమ్ అజయ్ జ్ఞానముత్తు దర్శకత్వంలో నటించడానికి రెడీ అవుతున్నారు. ఆ తరువాత మణిరత్నం దర్శకత్వంలో పొన్నియన్ సెల్వన్, అదే విధంగా మలయాళంలో తెరకెక్కినున్న పురాణ ఇతిహాసం కర్ణ చిత్రంలోనూ నటించనున్నారు. ఆ తరువాత శంకర్‌తో చిత్రం ఉంటుంది.

# ఆకట్టుకుంటున్న 'సాహో' పోస్టర్!




యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్, బాలీవుడ్ భామ శ్రద్ధా కపూర్ హీరోహీరోయిన్లుగా నటించిన చిత్రం 'సాహో'. వచ్చే నెల 30వ తేదీన ఈ సినిమా ప్రేక్షకుల ముందకు రాబోతోంది. ఈ నేపథ్యంలో చిత్రబృందం ప్రమోషన్ కార్యక్రమాలను వేగవంతం చేసింది. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించి చాలా పోస్టర్‌లను చిత్రబృందం విడుదల చేసింది.

తాజాగా ప్రభాస్, శ్రద్ధ ఒకర్నొకరు ప్రేమగా కౌగిలించుకున్న ఓ రొమాంటిక్ పోస్టర్ బయటకు వచ్చింది. ప్రభాస్ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఈ పోస్టర్‌ను షేర్ చేశాడు. 'సాహో' సినిమాలోని రెండో పాట విడుదల కాబోతోందని తెలియజేశాడు. తెలుగుతోపాటు తమిళం, హిందీ, మలయాళ భాషల్లో ఈ పాట టీజర్ విడుదల కాబోతోంది. తెలుగుతో ఈ గీతం 'ఏ చోట నువ్వున్నా..' అని సాగుతుంది. ఇప్పటికే 'సైకో.. ' అనే పాట విడుదలైన సంగతి తెలిసిందే.



# బన్నీ సోదరిగా నివేదా పేతురాజ్

స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్, స్టార్ డైరెక్టర్ త్రివిక్రమ్ కాంబినేషన్‌లో ఓ సినిమా రూపొందుతోన్న సంగతి తెలిసిందే. పూజా హెగ్డే హీరోయిన్‌గా నటిస్తోంది. కోలీవుడ్ హీరోయిన్ నివేదా పేతురాజ్ కూడా ఓ కీలక పాత్రలో నటిస్తుందని వార్తలు వినపడ్డాయి. కాగా లేటెస్ట్ సమాచారం ప్రకారం త్రివిక్రమ్ తెరకెక్కిస్తోన్న ఈ ఫ్యామిలీ ఎంటర్ టైనర్‌లో నివేదా బన్నీ సోదరి పాత్రలో కనపడుతుందట. హీరో పాత్రకు సమాంతర ప్రాధాన్యత ఉండే పాత్రలో ఉండే సోదరి పాత్రకు ఉన్న ప్రాముఖ్యతను గమనించిన నివేదా పేతురాజ్ ఆ సినిమాలో నటించడానికి ఒప్పుకుందట. హీరో సుశాంత్ జోడిగా నివేదా పేతురాజ్ కనపడనుందట. ఈ చిత్రంలో టబు కీలక పాత్రలో నటిస్తుంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో ఈ సినిమా చిత్రీకరణ జరుగుతోంది. వచ్చే ఏడాది సంక్రాంతికి సినిమాను విడుదల చేయాలని దర్శక నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.

# అఖిల్ సరసన ప్రియా మోహన్?

ముందు జోడీ లేకుండానే అఖిల్ తన ప్రయాణాన్ని ప్రారంభించారు. ఇప్పుడు తనతో పాటు 'గ్యాంగ్‌లీడర్' భామ కూడా జాయిన్ కానున్నారని తెలిసింది. 'బొమ్మరిల్లు' భాస్కర్ దర్శకత్వంలో అఖిల్ హీరోగా ఓ రొమాంటిక్ ఎంటర్‌టైనర్ తెరకెక్కుతోంది. ఈ సినిమాలో హీరోయిన్ ఎవరనేది ఇంకా ఫిక్స్ కాలేదు. నాని 'గ్యాంగ్‌లీడర్'లో హీరోయిన్‌గా నటించిన ప్రియా మోహన్‌ను అఖిల్ సినిమాలో హీరోయిన్‌గా తీసుకోవాలని ప్లాన్ చేస్తోందట చిత్రబృందం. జీఏ2 పిక్చర్స్ బ్యానర్‌పై 'బన్నీ' వాసు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

# టీఆర్‌ఎస్‌ను ప్రతీక్షణం వెంటాడుతాం

**- ప్రతిపక్షంగా పోరాటం అంటే ఏమిటో చూపిస్తాం**
**- దక్షిణాదిన బీజేపీ విస్తరణ వేగవంతమైంది**
**- కర్ణాటక అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం**
**- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధరరావు**

హైదరాబాద్, జులై 30(ఆర్‌ఎన్‌ఎ) : తెలంగాణలో టీఆర్‌ఎస్‌కు ప్రత్యామ్నాయం బీజేపీనే అని, రాబోయే రోజుల్లో టీఆర్‌ఎస్‌ను ప్రతిక్షణం వెంటాడతామని, ప్రతిపక్షం అంటే ఏమిటో చూపిస్తామని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధరరావు పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.. కర్ణాటకలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటుతో దక్షిణాదిన బీజేపీ విస్తరణ వేగవంతమైందని అన్నారు. కర్ణాటక అభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉందన్నారు. కాంగ్రెస్, జేడీఎస్ ప్రభుత్వానికి భవిష్యత్తు లేదని స్పష్టమైందన్నారు. కర్ణాటకలో బీజేపీ ఇంకా పుంజుకుంటుందన్నారు. కాంగ్రెస్, జేడీఎస్ నుంచి ఎంతో మంది బీజేపీలో చేరాలని కోరుకుంటున్నారన్నారు. టీఆర్‌ఎస్‌ను ప్రతిక్షణం వెంటాడుతామని మురళీధరరావు పేర్కొన్నారు. ప్రతిపక్షంగా పోరాటం అంటే ఏంటో చూపిస్తామన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం చేతగానిదని, టీఆర్‌ఎస్‌కు రాజకీయ దృక్పథం లేదన్నారు. మున్సిపల్ బిల్లు చట్ట సవరణ ఆర్డినెన్స్ ఎక్కడ అని మురళీధర్‌రావు ప్రశ్నించారు. ప్రజలను మభ్యపెట్టడానికే ఆర్డినెన్స్ అని కల్లబొల్లి మాటలు చెప్పారన్నారు. మున్సిపల్ ఎన్నికలు ఒక హాస్యాస్పదమన్నారు. టీఆర్‌ఎస్‌కు బుద్ధి చెప్పాలని ప్రజలను కోరుతున్నానన్నారు. పలు పార్టీల్లో ప్రధాన భూమిక పోషించిన నాయకులందరూ బీజేపీ వైపు మొగ్గు చూపుతున్నారన్నారు. కేసీఆర్‌పై పోరాడాలనుకుంటున్న వారు బీజేపీలో చేరుతున్నారని మురళీధరరావు పేర్కొన్నారు.

# గంజాయిమత్తులో యువకుడి హత్య

హైదరాబాద్,జూలై29(ఆర్‌ఎన్‌ఎ): ఫిలింనగర్‌లో సోమవారం ప్రేమ్ అనే యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. అయితే స్నేహితులే ప్రేమ్‌ను కొట్టి చంపినట్టుగా తెలుస్తోంది. ప్రేమ్‌కు, సతీశ్ అనే వ్యక్తికి మధ్య ఉన్న విభేదాలే ఈ హత్యకు కారణమని పోలీసులు అనుమానిస్తున్నారు. గంజాయి తాగుదామని సతీశ్ అనే వ్యక్తి ప్రేమ్‌ను పిలిచారు. గంజాయి తాగిన అనంతరం మత్తులో ప్రేమ్‌కు, సతీశ్‌కు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ క్రమంలో అక్కడే ఉన్న మిగతా వ్యక్తులు ప్రేమ్‌పై దాడి చేశారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడ్డ ప్రేమ్ అక్కడికక్కడే మృతిచెందారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# అవినీతి అనేది ఉండొద్దు

**- కలెక్టర్‌లు, ఎస్పీలు ఆకస్మిక తనికీలు చేయండి**
**- సెప్టెంబరు నుంచి కొత్త ఇసుక పాలసీ**
**- అన్ని ర్యాంపుల్లో వీడియో కెమెరాలు ఉంటాయి**
**- పారదర్శక విధానంతో ఇసుక కొరత అన్నది లేకుండా చూడాలి**
**- అవసరమైతే మరిన్ని ర్యాంపులు తెరవండి**
**- ప్రతి కలెక్టర్ గ్రామ సచివాలయాన్ని ఒక బిడ్డ మాదిరిగా చూడాలి**
**- సంతృప్తి స్థాయిలో పథకాలు అమలు జరగాలి**
**- 'స్పందన'లో వచ్చే ప్రతీ ఫిర్యాదు పరిష్కారంకు కృషి చేయండి**
**- ప్రజల్లో ప్రభుత్వంపై, అధికారులపై మరింత నమ్మకం పెంచండి**
**- స్పందన కార్యక్రమంపై కలెక్టర్లు, ఎస్పీలతో సీఎం జగన్మోహన్‌రెడ్డి**

అమరావతి, జులై30(ఆర్‌ఎన్‌ఎ) : రాష్ట్రంలో అవినీతి అనేది ఉండొద్దని, పనుల కోసం కార్యాలయాలకు వచ్చిన ప్రజలు సంతృప్తితో వెళ్లాలని ఏపీ సీఎం జగన్మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్పందన(ప్రజా పరిష్కార వేదిక) కార్యక్రమంపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో సీఎం జగన్ సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా జగన్ మాట్లాడుతూ.. తాము పెట్టిన అర్జీ చెత్తబుట్టలోకి పోవడం లేదు.. వాటిని కలెక్టర్లు పరిశీలిస్తున్నారనే సంకేతం ప్రజల్లోకి వెళ్లిందని అన్నారు. ఆ నమ్మకంతోనే స్పందన కింద వస్తున్న దరఖాస్తుల సంఖ్య రోజురోజుకీ పెరుగుతోందని తెలిపారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేందుకు ప్రతీ కలెక్టర్ గ్రామ సచివాలయాన్ని ఒక బిడ్డ మాదిరిగా చూడాలని సూచించారు. కలెక్టర్లు ధ్యాస పెడితేనే వివిధ సమస్యలు త్వరితగతిన పరిష్కారమవుతాయన్నారు. ప్రతీ ఎమ్మార్వో కార్యాలయం, ఎంపీడీఓ కార్యాలయం కూడా స్పందనలో పాల్గొంటోందా? లేదా? ప్రతి ఎమ్మార్వో, ఎంపీడీఓ స్పందనను సీరియస్‌గా తీసుకుంటున్నారనే అనుకుంటున్నా. ఎక్కడైనా అలా జరగకుంటే.. ఇకపై జరిగేలా చూసుకోవాలని కలెక్టర్లు, ఎస్పీలను జగన్ ఆదేశించారు. ఫోకస్ విషయంలో ఎక్కడా వెనకడుగు వేయొద్దని, మండలాల్లో ఎక్కడా అవినీతి కూడా లేకుండా చూడాలని సూచించారు. ప్రజలు సంతృప్తిగా ఉండాలని, కలెక్టర్లు, ఎస్పీలు ఆకస్మిక తనిఖీలు చేయాలన్నారు. అవినీతి చేస్తే సహించబోమని ప్రతి సమీక్షా సమావేశంలో చెప్పాలని, అవినీతి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ చెడ్డపేరు తెచ్చుకోవద్దని, ఎమ్మార్వో కార్యాలయంలో జరిగితే కలెక్టర్‌కు, పోలీస్ స్టేషన్‌లో జరిగితే ఎస్పీకి చెడ్డపేరు వస్తుందని, అందుకే ప్రతి సమీక్షా సమావేశంలో ఈ విషయాన్ని గుర్తు చేస్తున్నా అని అధికారులతో జగన్ అన్నారు. సెప్టెంబరు నుంచి కొత్త ఇసుక పాలసీ అమల్లోకి వస్తుందన్నారు. అన్ని ర్యాంపుల్లో వీడియో కెమెరాలు ఉంటాయని, పారదర్శక విధానం ఉంటుందని, ఇసుక కొరత అన్నది లేకుండా చూడాలని, అవసరమైతే ర్యాంపులు తెరవండని, వాటి సంఖ్య పెంచండని సూచించారు. అదే సమయంలో అవినీతి లేకుండా చూసుకోండి. ఇసుక లభ్యత లేకపోతే రేటు పెరిగిపోయి ప్రజలు ఇబ్బంది పడతారని, ఇసుక సమస్యపై కచ్చితంగా దృష్టి పెట్టండి అని సీఎం జగన్ అధికారులకు సూచించారు.

మధ్యాహ్న భోజనం క్వాలిటీపై ప్రవేశపెట్టండి ..

మధ్యాహ్న భోజనం క్వాలిటీపై దృష్టిపెట్టాలని జగన్ అధికారులకు సూచించారు. పాత ప్రభుత్వం పెట్టిన బకాయిలన్నింటినీ విడుదల చేయమని ఆదేశించానని, మధ్యాహ్న భోజనం పథకానికి సరైన సమయంలో డబ్బులు ఇవ్వాలని, లేకపోతే భోజనం నాణ్యత తగ్గిపోతుందన్నారు. చెల్లింపులు సకాలంలో జరగాలని, ఈ విషయంపై ముఖ్యమంత్రి కార్యాలయం దృష్టిపెడుతుందని, గుడ్డు నాణ్యత బాగోలేదని నా దృష్టికి వస్తోంది. దానిపై దృష్టిపెట్టాలని జగన్ సూచించారు. మధ్యాహ్న భోజన బాధ్యత కలెక్టర్లకే అప్పగిస్తున్నామని, పైస్థాయిలో మధ్యాహ్నభోజనంపై ఎలాంటి నిర్ణయాలు వద్దని స్పష్టం చేశారు. గ్రామ, వార్డు సచివాలయాలకు భవనాల గుర్తింపు తప్పనిసర అని, అన్ని వసతులు ఉన్నాయా? లేదా? చూసుకోవాలన్నారు. కంప్యూటర్ పెట్టాలని, ఇంటర్నెట్ కనెక్షన్ ఉండాలని, స్కానర్ ఉండాలని, ప్రింటర్ ఉండాలని జగన్ సూచించారు. దరఖాస్తు పెట్టిన 72 గంటల్లో రేషన్ కార్డు, పెన్షన్ కార్డు ఇచ్చేట్టు ఉండాలని జగన్ ఆదేశించారు. గ్రామ సెక్రటేరియట్ పెట్టిన తర్వాత అడిగిన వారికి అడిగిన కార్డు ఇచ్చేట్టు ఉండాలన్నారు. ఇలా అయితేనే గ్రామ సచివాలయానికి ఒక అర్థం వస్తుందని, అలాంటప్పుడే ప్రజల హృదయాల్లో గ్రామ సచివాలయం నిలుస్తుందన్నారు. ఇక మినరల్ వాటర్ ప్లాంట్లు, మురుగునీటి శుద్ధి ఎ÷-లాంట్లమీద కూడా దృష్టిపెట్టండని, వాటిని తిరిగి నిర్వహణలోకి తీసుకురావాలని జగన్ సూచించారు. జిల్లాలో ఉన్న ప్లాంట్లు అన్నీ కూడా కచ్చితంగా పనిచేయాలని, కరువు పీడిత ప్రాంతాల్లో నవధాన్యాల సాగుకు దృష్టిపెట్టాలన్నారు. ఈ మేరకు రైతులను ఎడ్యుకేట్ చేయాలి అని సీఎం జగన్ కలెక్టర్లను ఆదేశించారు.

# యురేనియం తవ్వకాల ఆలోచన విరమించాలి

**నల్లమల అడవులను రక్షించాలి**
**పాలమూరు అధ్యయన వేదిక డిమాండ్**

మహబూబ్‌నగర్,జూలై 30 (ఆర్‌ఎన్‌ఎ): నల్లమల అడవుల్లో యురేనియం విషయంలో కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గాలని పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి అన్నారు. ఇక్కడ యురేనియం తవ్వకాల వల్ల జనజీవనం చిద్రం అవుతుందని అన్నారు. అమెరికా లాంటి దేశాలే యురేనియంపై నిషేదం విధించాయన్నారు. అయినా వాటిని తవ్వితీయడం ద్వారా నల్లమల అడవుల్లో అలజడి చెలరేగగలదని అన్నారు. ఇక్కడి జనజీవన సౌందర్యం అంతరించి పోగలదని అన్నారు. వచ్చే నెల 2,3 తేదీల్లో ప్రొఫెసర్ హరగోపాల్‌తో కలిసి నల్లమలలో తిరుగుతున్నామని, యురేనియం వల్ల ఏం నష్టం జరగబోతుందో ప్రజలకు వివరిస్తామన్నారు. దీనిని అడ్డుకోవడానికి తమవంతు పోరాటం చేస్తామని అన్నారు. ఇకపోతే పాలమూరు పథకంలో ఎత్తిపోసే నీటిని నల్గొండ జిల్లా పరిధిలోని డిండికి నీటిని తరలించే ప్రయత్న చేస్తున్నారని, ఈ ప్రయత్నాన్ని విరమించుకోవాలని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలమూరు నుంచి డిండికి నీళ్లు తీసుకెళ్లం అని ప్రకటించినా పనులు మాత్రం వేగవంతంగా జరగుతున్నాయని అన్నారు. గోదావరి నీటిని ఖమ్మం, నల్గొండ జిల్లాలతోపాటు రంగారెడ్డి జిల్లాదాకా తెచ్చే ప్రణాళికలను రూపొందించాలన్నారు. అదే విధంగా పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేయాలన్నారు. మల్లన్న సాగర్‌లో ఇచ్చిన పరిహారం ఇక్కడ ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. అనేక ఉద్యమాల ద్వారా 2013లో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలకు సంబంధించి 72 జీఓ సాధించుకున్నామని గుర్తు చేశారు. ఈ విషయంలో తెలంగాణ ఉద్యమాన్ని తప్పుదోవ పట్టించేందుకే కాంగ్రెస్ వాళ్లు తొందర పడి జీఓ ఇచ్చారని మంత్రి నిరంజన్‌రెడ్డి వాఖ్యానించడం చూస్తే ఈ జీఓ రావడం ఇష్టం లేనట్లుందన్నారు. అయితే ముందుగా అనుకున్న విధంగా ఎగువ ప్రాంతమైన జూరాల నుంచి కాకుండా దిగువ ప్రాంతమైన శ్రీశైలం నుంచి ఈ పథకాన్ని ప్రారంభించారన్నారు. ఒకప్పుడు జూరాల నుంచి పాకాలకు నీరు తరలిద్దామని మాట్లాడిన సీఎం కేసీఆర్ పాలమూరు పథకానికి జూరాలలో నీరుదొరకదని మాట్లాడడం కేవల వివక్ష మాత్రమే అన్నారు. దీనివల్ల నార్లాపూర్, ఏదుల, వ్టటెం, రిజర్వయర్లలో భూములు, ఇళ్లు మునిగిపోయే పరిస్థితి వచ్చిందన్నారు. ఎదుల నుంచి డిండికి నీటిని తరలించేందుకు పాలమూరు-డిండి పథకాన్ని ప్రారంభించారని దీని వల్ల ఉల్పర, సింగరాజు పల్లి, ఎర్రవల్లి, ఇర్విన్ రిజర్వాయర్లకు వేలాది ఎకరాల కల్వకుర్తి ఆయకట్టు మునిగిపోయే పరిస్థితి ఉందన్నారు. ఏదుల రిజర్వాయర్ నుంచి నల్గొండ జిల్లా శివన్న గూడెం ప్రాంతానికి నీరు తలించే ప్రక్రియను కృష్ణ నీటితో కాకుండా కాళేశ్వరం నీటితో చేయాలన్నారు. శివన్న గూడెం 385 మీటర్ల ఎత్తులో ఉండగా కాళేశ్వరం పథకం పరిధిలోని బస్వాపూర్ రిజర్వాయర్ 490 మీటర్ల ఎత్తులో ఉన్నందున గ్రావిటీ ద్వారా నీటిని తరలించడం సులభమవుతుందన్నారు.

# ప్రైవేట్ నిర్మాణ సంస్థలో కార్మికులకు అస్వస్థత

**హుటాహుటిన ఆస్పత్రికి తరలింపు**

మేడ్చల్,జూలై30(ఆర్‌ఎన్‌ఎ): పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో అపర్ణ కేనోపి నిర్మాణ సంస్థలో పని చేస్తున్న దాదాపు 20 మంది కార్మికులు అస్వస్థతకు గురయ్యారు. వీరిని వెంటనే స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అస్వస్థతకు గురైన కార్మికులంతా ఒరిస్సా, పశ్చిమ బెంగాల్, జార్ఖండ్ రాష్ట్రాలకు కు చెందిన వ్యక్తులుగా తెలుస్తోంది. కార్మికులకు సరైన వసతి లేకుండా చిన్న చిన్న ఇనుప రేకులతో నిర్మించిన గుడారాలలో ఉంచడం, నివాస పరిసరాల్లో మురికి నీళ్లతో కూడిన చెరువు ఉండటంతో వారు అస్వస్థతకు గురయ్యారని తెలుస్తోంది. అపరిశుభ్ర వాతావారణంలో పనిచేస్తున్నకారణంగా వారు అస్వస్థతకు గురయ్యారని సమాచారం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## సెర్బియా పోలీసుల అదుపులో..

# నిమ్మగడ్డ ప్రసాద్?

**- వాన్‌పిక్ వ్యవహారంలో రస్‌అల్‌ఖైమా ఫిర్యాదు**

హైదరాబాద్, జులై30(ఆర్‌ఎన్‌ఎ) : ప్రముఖ వ్యాపారవేత్త నిమ్మగడ్డ ప్రసాద్‌ను సెర్బియా పోలీసులు అదుపులోకి తీసుకునట్లు తెలుస్తోంది. వాన్‌పిక్ వ్యవహారంలో రస్‌అల్‌ఖైమా ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. ప్రకాశం, గుంటూరు జిల్లాల్లో వాన్‌పిక్ ప్రాజెక్టు కోసం రస్‌అల్ ఖైమా సుమారు రూ. 750కోట్లు పెట్టుబడులు పెట్టింది. ఈ సంస్థతో పాటు నిమ్మగడ్డ ప్రసాద్ నేతృత్వంలోని కొన్ని సంస్థలు ఆ రెండు జిల్లాల్లో దాదాపు 11వేల ఎకరాల భూమిని కొనుగోలు చేశాయి. పోర్టు నిర్మాణంతో పాటు ఆయా భూముల్లో పరిశ్రమలు నెలకొల్పాలని అప్పట్లో ప్రణాళికలు రూపొందించారు. ఈ క్రమంలో కేసులు, అరెస్టులతో ఆ ప్రాజెక్టులు వివాదాల్లో చిక్కుకున్నాయి. ప్రస్తుత ఏపీ సీఎం జగన్ అక్రమాస్తుల కేసులో భాగంగా వాన్‌పిక్ భూముల వ్యవహారంపైనా గతంలో సీబీఐ కేసు నమోదు చేసింది. ఈ క్రమంలో నిమ్మగడ్డ ప్రసాద్ అరెస్టయ్యారు. దీంతో ఈడీ ఆ భూములను స్వాధీనం చేసుకోవడంతో రస్‌అల ఖైమా పెట్టిన పెట్టుబడులు స్తంభించిపోయాయి. ఈ ప్రాజెక్టులపై అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సహకరించడం వల్లే జగన్ సంస్థల్లో నిమ్మగడ్డ కంపెనీలు పెట్టుబడులు పెట్టినట్లు దర్యాప్తు సంస్థలు అభియోగాలు నమోదు చేశాయి.

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas, Ph.No.040- 2766 2477.
**RNI No.52865/93.** E-mail :netinijam93@gmail.com.